# కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి




తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 26 మార్చి 2025 | పేజీలు-23

## ప్రశ్నించిన ప్రతి చోట

# విలేకరులకు బెదిరింపులే...



**అర్ధరాత్రి అక్రమ మట్టి రావా నా టిప్పర్ లారీల సీజ్**

**అమ్మ తెలియకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న పాలాట గ్రామంలో అర్ధరాత్రి పట్టుకున్న పోలీసు అధికారులు - స్థానికుల వెల్లడి**

**ఈ విషయంపై మమ్మల్ని ఎందుకు అడగలే అంటూ అధికారుల బెదిరింపులు విలేకరులకు?**

**మనోహరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్ బెదిరింపు కాల్స్**

**మనోహరాబాద్, మార్చ్ 25 ( ప్రజా జ్యోతి )**

మండలంలోని అధికారుల నిద్రమత్తు వీడలే అని అంశాలు రాసిన కథనాలు ప్రజా జ్యోతిలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ విషయం దృష్టిలో పెట్టుకొని కొంతమంది అధికారులు బెదిరింపులకు దిగుతున్నారు. సోమవారం అర్ధరాత్రి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నారని సమాచారం పాలాట గ్రామానికి చెందిన కొందరు స్థానికులు తెలపడంతో ఈ విషయమై ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్, మీడియా మిత్రులందరికీ తెలియాలని గ్రూప్లో షేర్ చేసినందుకు ఓ పోలీస్ అధికారి ఫోన్ చేసి ఏకంగా నీకేమైనా తెలుసా సిఐ పట్టకుండా నిజం నిరూపిస్తావా అంటూ పోలీస్ స్టేషన్ రావాలంటూ ప్రజా జ్యోతి విలేఖరి పై బెదిరింపులకు దిగాడు. ఈ విషయమై ప్రజా జ్యోతి విలేకర్ తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఫిర్యాదు చేశారు. శ్రీ రంగా కృష్ణ సానుకూలంగా స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటాము ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టి - మిగతా2లో



## వైభవంగా శివాలయ ఆశ్రమ వార్షికోత్సవం

**ఆధ్యాత్మిక బాటలో ప్రతి ఒక్కరం నడవాలి**

**శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి**

**ఆంజనేయ స్వామికి లక్ష తమలార్చన, మినపవడల నివేదన**

**కొల్చారం (ప్రజాజ్యోతి )**

పరమాత్ముని తరించాలంటే ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావన కలిగి ఉన్నప్పుడే భగవంతుని చేరుకోగలుగుతామని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి , శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి స్పష్టం చేశారు. మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో మంగళవారం శివాలయ, ఆశ్రమ 5 వ వార్షికోత్సవ - మిగతా2లో



## సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ వల్లూరు క్రాంతి

**పదిమంది వైద్యులకు షోకాజ్ నోటీసులు**

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**సిబ్బంది, వైద్యులు సమయపాలన పాటించాలి**

**సంగారెడ్డి , మార్చ్ 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=**

అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అవుతున్న సిబ్బంది ని కమిషనర్ కార్యాలయానికి సరెండర్. సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మంగళవారం ఆకస్మిక తనిఖీ - మిగతా2లో



# సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ వల్లూరు క్రాంతి

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా సుమారు పదిమంది వైద్యులు క్యాజువల్ లీవులు ఎక్కువగా తీసుకున్నట్లు , రోజువారీ విధులకు గైర్హాజరయినట్లు కలెక్టర్ గుర్తించారు. వారికి షోకాజ్ నోటీసులు జరీ చేయాలనీ, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అనుమతి లేకుండా ఎక్కువ రోజులుగా విధులకు హాజరు గాని వైద్యాధికారులను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ శాఖ కార్యాలయానికి సరెండర్ చేయాలని సూపరిండెంట్ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి లోని అన్ని వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సిబ్బంది ఉదయం 9:15 వరకు విధులకు హాజరుకావాలని, ప్రతి రోజు సిబ్బంది వైద్యుల హాజరును పరిశీలించాలని ఆసుపత్రి సూపరిండెంట్ ను ఆదేశించారు.వైద్యులు, సిబ్బంది తమ విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఆస్పత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఆస్పత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని సూచించారు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగుల సహాయయకులకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (%జూ=%) నిధులు ఉపయోగించి నిర్మించే ప్రత్యేక వసతి భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు . ఆసుపత్రికి వచ్చే రోగులకు తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి చేపట్టాల్సిన మార్పుల పై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో మాట్లాడారు. రోగులకు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్ గా చేరిన వారికి అందిస్తున్న భోజనం, పాలు, బ్రెడ్ ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు .





అనంతరం ఆసుపత్రిలోని ఫిజియోథెరపీ కేంద్రాన్ని,దంతవైద్య విభగాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఫిజియోథెరపీ కేంద్రంలో అవసరమైన పరికరాలను ఏర్పాటు కు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రతి ఉద్యోగి తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ అనిల్ కుమార్ , వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## ప్రశ్నించిన ప్రతి చోట విలేకరులకు బెదిరింపులే...

-మొదటిపేజీ తరువాయి

పలుకు రాళ్లు అలాంటి అంశాలపై మా దృష్టికి తేవాలని విలేఖరికి ధైర్యం చెప్పి ఓదార్చాడు. వీలైనంత త్వరగా మనోహరాబాద్ లో ఉన్న అధికారులను, బదిలీ చేయాలని జర్నలిస్ట్ సంఘాలు కోరుతున్నాయి. లేనియెడల మెదక్ జిల్లా మనోహరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్, ఆయా జనరిస్ సంఘాలతో నిరసనకు దిగే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. అక్రమ మట్టి రవాణా రాయడం తప్ప అధికారులు రాత్రి వేళల్లో పనిచేయకుండా స్థానికంగా ఎందుకు ఉండడం లేదని ప్రశ్నించడం మరో తప్ప అని విధంగా జర్నలిస్టు సంఘాలు ఆలోచిస్తున్నాయి ఇప్పటికైనా పట్టుకున్న అక్రమంగా మట్టితో రవాణా చేస్తున్న లారీ యజమానులపై లారీ లపై కేసు నమోదు చేసి వారిని 24 గంటల్లో కోర్టులో అప్పగించాలని జర్నలిస్ట్ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## వైభవంగా శివాలయ ఆశ్రమ వార్షికోత్సవం

-మొదటిపేజీ తరువాయి



సందర్భంగా హాజరైన శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో గ్రామ పురోహితులు కోలాచాల శ్రీనివాస్ శర్మ వేద మంత్రోత్సాహరణల మధ్య పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. 108 ఒక వంద ఎనిమిది లీటర్ల ఆవు పాలతో శివాలయంలోని శివలింగానికి పాలాతో అభిషేకం చేశారు, లక్ష తమలపాకులతో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ. 1000 మినప వడలతో ఆంజనేయ స్వామికి నివేదన చేశారు. ఈ సందర్భంగా స్వామివారు ప్రసంగిస్తూ లోకకళ్యాణార్థమే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పరమాత్ముని సేవలో నిరంతరం ఉండాలని వివరించారు. ప్రతి ఒక్కరిని ఆధ్యాత్మిక బాటలో నడిపించాలన్నదే ఆకాంక్ష అన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ మహత్కార్యం లో భక్తులు, ప్రజలు పాల్గొని అభిషేకం,ఆంజనేయస్వామికి సామూహికంగా తమలార్చనలు చేశారు.ఆలయ ప్రాంగణమంతా శివ నామ స్మరణతో మారు మ్రోగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ, భజన మండలి సభ్యులు సంఘమేశ్వర్,పాండు రంగా చారి,వీరేశం, వెంకటరమణ రాజిరెడ్డి,ప్రభాకర్,ఆంజనేయులు, ఆరు గొండ శ్రీధర్, మురళీధర్, రాజగౌడ్, ఆంజనేయులు,చిన్న రాములు, దశరత్,చెన్నయ్య , సంతోష్, రఘు, బొజ్జ వీరేశం,సంజీవ్ రావు,సిద్దిరా ములు,సంతోష్, నాగేందర్,ఆనంద్, రామానుజం, బాలరాజు,అంజయ్య, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఫలితం హుస్నాబాద్ కి శాతవాహన యూనివర్సిటీ

### ఇంజనీరింగ్ కాలేజి మంజూరు చేస్తూ జీవో నెంబర్ 18 ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

**హైదరాబాద్ :** పెద్దపల్లి సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు శాతవాహన యూనివర్సిటీ కి హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజి, యూనివర్సిటీ కి లా కాలేజి మంజూరు. శాతవాహన యూనివర్సిటీ కి ఇంజనీరింగ్ కాలేజి,లా కాలేజి మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్. హుస్నాబాద్ కు శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి మంజూరు కావడం పట్ల హుస్నాబాద్ ప్రజల హర్షం.

## ఎంఫార్మసీ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులు

**హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఫార్మసీ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ (పీసీఐ) మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షల ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను సంబంధిత కళాశాలల నుంచి మూడు వారాల తర్వాత పొందవచ్చని చెప్పారు.ఈ రివాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 29వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ. 200 అపరాధ రుసుముతో వచ్చే నెల 2వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పరీక్ష జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈనెల 29వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

## 14 ఏళ్లుగా పెండింగ్‌లోనే ఘట్కేసర్ ప్లై ఓవర్ ఎట్టకేలకు నిధులు మంజూరు

**హైదరాబాద్ :** గత 14 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఘట్కేసర్ ఫ్లై ఓవర్ పనులు ఇకపై శరవేగంగా ముందుకు సాగనున్నాయి. అయితే, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా 14 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ పనులను ప్రారంభించాలని డిప్యూటీ సీఎంకు మాజీ మంత్రి మల్లారెడ్డి వినతిపత్రం సమర్పించారు. అయితే, మల్లారెడ్డి వినతిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పనులు ప్రారంభించేందుకు రూ.50 లక్షల నిధులు మంజూరు చేశారు దీంతో మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది

**హైదరాబాద్ :** డీలిమిటేషన్ పై స్పందించిన తెలంగాణ సీనియర్ కాంగ్రెస్ నేత వీహెచ్

డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు. అన్ని రాజకీయ పక్షాలు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా సంఘీభావం ప్రకటించాలన్న వీహెచ్ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నియోజకవర్గాల పునర్విభజన డీలిమిటేషన్ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో ఇటీవల చెన్నైలో వివిధ రాజకీయ పక్షాలతో అఖిలపక్ష సమావేశం కూడా జరిగింది. డీలిమిటేషన్‌ను మరో 25 ఏళ్లు స్తంభింపజేయాలని దక్షిణాది రాష్ట్రాల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే ఉత్తరాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల సంఖ్య గణనీయంగా పెరిగి, దక్షిణాది రాష్ట్రాల్లో తగ్గే ప్రమాదం ఉందని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ఎవరికీ నష్టం జరగని రీతిలో శాస్త్రీయ విధానం కనుగొనే వరకు డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై తాజాగా తెలంగాణకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ పీసీసీ అధ్యక్షుడు వి. హనుమంతరావు స్పందించారు. దేశంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నిర్వహించబోయే డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పక్షాలు సంఘీభావం ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జోగులాంబ ఆలయ పరిసరాల అభివృద్ధి,సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్






**గద్వాల మార్చి 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం,ఆలంపూర్ యొక్క ఆధ్యాత్మిక/యాత్రా అవసరాలు,స్థిరమైన పర్యాటకాన్ని దృష్టిలో ఉంచుకొని సమగ్ర పునర్వ్యవస్థీకరణ ప్రధాన ప్రణాళికపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జోగులాంబ దేవస్థానం అభివృద్ధి కొరకు ఏర్పాటైన పర్యవేక్షణ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలంపూర్ పునరుద్ధరణ ప్రణాళికను ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఆలంపూర్ తెలంగాణలో ఏకైక శక్తిపీఠంగా ఉన్నందున,దీని ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని దేవాలయ అభివృద్ధితో పాటు పర్యాటక అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు,ఆలయ పరిసరాల అభివృద్ధి,మరియు సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు.ప్రసాద్ పథకం భవనానికి నీటి సరఫర కోసం మున్సిపల్ కమిషనర్,ఇంట్రా ఈ.ఈ,పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు నది నుంచి నీటి శుద్ధి విషయంపై ఫీల్డ్ విజిట్ నిర్వహించి15 రోజుల్లో వ్యయ అంచనాలను సమర్పించాలన్నారు.ప్రసాద్ పథకం భవనాన్ని టూరిజం శాఖ అధికారులు వెంటనే దేవదాయ శాఖకు అప్పగించాలని సూచించారు.దేవాలయానికి అనుసంధానించే రహదారుల అభివృద్ధికి గాంధీ జంక్షన్ నుండి ఆలయం వరకు రహదారి వివరాలు సిద్ధం చేయాలని,మురుగునీటి కాలువ వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. దేవాలయ పరిసర ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టంను,భక్తులకు త్రాగునీటి సదుపాయంతో పాటు క్లాక్ రూమ్ ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. హైదరాబాద్-కర్నూలు నుండి ఆలంపూర్ మార్గాల్లో దిశానిర్దేశక బోర్డులు,నంది %ం% శివ చత్రువుల్లో సూచికలు ఏర్పాటు చేయాలని, అలాగే బస్టాప్,ఆటోస్టాండ్ అభివృద్ధి,సైన్‌బోర్డులు,గోడలపై పెయింటింగ్ పనుల కోసం ఫీల్డ్ విజిట్ నిర్వహించి 15 రోజుల్లో లైన్ అంచనాలను సమర్పించాలని ఆర్అండ్‌బి శాఖకు ఆదేశించారు. ప్రస్తుత పార్కింగ్ ప్రాంతంలో మొక్కలు నాటి గ్రీనరీని పెంచాలని, టాయిలెట్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పర్యాటక శాఖ అధికారులకు ఆదేశించారు.ఆలయ పరిసరాల్లో శుభ్రత నిర్వహణ,పచ్చదనం పెంపొందించేందుకు వృక్షార్చన, చెట్లను నాటడం,పర్యావరణ అనుకూల అభివృద్ధి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఆలయ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని అధికారులకు ఆదేశించారు.దేవాలయం వద్ద అభివృద్ధి పనులు చేపట్టేందుకు శాఖల వారీగా వారం రోజులలో ప్రతిపాదనలను అందజేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీవో శ్రీనివాసరావు, రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు,అసిస్టెంట్ స్థాపతి గణేష్, ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి,టెంపుల్ డిజైనర్ గోవింద హరి,ఏడీ ఆర్కియాలజీ నాగలక్ష్మి, ఈ.ఓ పురేందర్,డిపిఓ నాగేంద్రం, అలంపూర్ తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు,ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస రావు,ఆర్ అండ్ బి ఎస్.ఈ.వనజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సొరంగంలో మరో మృతదేహం లభ్యం




**-నిరంతరాయంగా కొనసాగుతున్న సహాయక చర్యలు**

**-పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహం తరలింపు**

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ మార్చ్ 25( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామ సమీపంలో ఎస్ ఎల్ బి సి సొరంగంలో గత నెల 22వ తేదీన పనుల నిమిత్తం లోపల కు వెళ్లిన కార్మికుల సొరంగం పైకప్పు కూలిన సంఘటనలో 8 మంది సజీవ దహనమైన సంఘటన విషయం విధితమే సహాయక చర్యల్లో భాగంగా మంగళవారం మరో మృతదేహాన్ని రెస్క్యూ బృందాలు వెలికి తీశాయి.. అధికారుల వివరాల మేరకు మృతిని వివరాలు ఇలా ఉన్నాయి మృతుడు మనోజ్ కుమార్(51) స్వగ్రామం బంగర్ మావు జిల్లా సఫి పుర ఉన్మాన్, రాష్ట్రం ఉత్తర ప్రదేశ్ పనిచేస్తున్న కంపెనీ జయప్రకాష్ అసోసియేట్స్ లో సొరంగం లోపల కార్మికులుగా విధులు నిర్వహిస్తూ ,మృత్యువాత పడ్డాడు, కాగ పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు, మృతునికి భార్యతో పాటు ఇద్దరు



సంతానం ఉన్నారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతుని స్వగ్రామానికి ప్రభుత్వపరంగా తరలించనున్నారని విశ్వసనీయమైన సమాచారం. ఇదిలా ఉండగా ఈ సొరంగం ఘటనలో గల్లంతైన ఇంకో 6 మంది జాడ తెలియాల్సి ఉంది. ఈ ఆపరేషన్ ఎస్ ఎల్ బి సి టన్నెల్లో ఎన్ డి ఆర్ ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ సింగరేణి రెస్క్యూ కంపెనీలతోపాటు వివిధ ర్యాట్హోల్ మైనర్స్ ఏజెన్సీలు సహాయక చర్యలు నిమగ్నమయ్యారు, సొరంగంలోపల షిఫ్టుల వారిగా 600కు పైగా సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్లు పాల్గొంటున్నారని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. కాగా ఎన్ని అవతారాలు, అవరోధాలు ఏర్పడ్డ మిగతా మృతు దేహాలను వెలికి తీస్తామని ఉన్నత అధికారులు కలెక్టర్ భగవత్ సంతోష్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పేర్కొన్నారు. అదేవిధంగా మృతుని కుటుంబానికి ప్రభుత్వపరంగా 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించిందని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ పేర్కొన్నారు




## పాలెం వెంకన్న ఉండి లెక్కింపు




**నాగర్ కర్నూలు, మార్చి 25 ప్రజా జ్యోతి**



బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపును నాగర్ కర్నూల్ దేవాదాయ శాఖ జిల్లా పర్యవేక్షకులు వెంకటేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక సభ్యులు విష్ణుమూర్తి ఆధ్వర్యంలో భక్తులచే నిర్వహించారు.జనవరి 23 నుండి నేటి వరకు వెంకన్న ఆలయం శివాలయం పరిధిలోని హుండీలు లెక్కించగా వచ్చిన ఆదాయం 3,17,864 రూపాయలు నగదు,35 గ్రాముల బంగారం వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారికి మడుపులు,కానుకలు సమర్పించినట్లు ఆలయ నిర్వహణ అధికారి సిహెచ్ రంగారావు తెలిపారు.అనంతరం హుండీ లెక్కించిన భక్తులకు,పూజలలో పాల్గొన్న భక్తులకు స్వామివారికి,అమ్మవార్లకు ప్రత్యేకంగా నివేదించిన తీర్థప్రసాధారణం వితరణ చేశారు.కార్యక్రమంలో ప్రధాన అర్చకులు,గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.ం

## యువకులు బెట్టింగ్ కు పాల్పడరాదు

**-సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలి: ఊట్కూర్ ఎస్సై కృష్ణంరాజు**



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 25 (ప్రజా జ్యోతి):**



నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఊట్కూర్ మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రజలకు, యువకులకు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలు, అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని, ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడరాదని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఎస్ఐ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. యువకులు ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడరాదని సూచించారు. బెట్టింగ్స్ వల్ల ఆర్థికంగా నష్టపోయి, ఆత్మహత్యలకు దారితీస్తాయని, డబ్బులు లేకపోతే దొంగతనాలకు పాల్పడతారని అలాంటి వాటికి దూరంగా ఉండాలని, తమ పిల్లలు చుట్టుపక్కల వారు బెట్టింగ్ కు పాల్పడితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని ఎవరి పైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్స్ మహేష్, విజయ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



కేశంపేట: మార్చి 25 (ప్రజా జ్యోతి)

కేశంపేట మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన కానుగుల చంద్రయ్య ఆదివారం మృతి చెందాడు విషయం తెలుసుకున్న కేశంపేట తాజా మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి మృతుని కుటుంబానికి రూ.5000/-ఆర్థిక సహాయం అందజేశారు, హెచ్ఎం సంతోష్ బాబు రూ.2000/-, గ్రామానికి చెందిన సీనియర్ అడ్వకేట్ భాస్కర్ రూ. 1000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశార . సోమవారం కానుగుల చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు,వారి కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసానిచ్చారు.

# అలియాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




శామీర్ పేట్,మార్చి25 (ప్రజాజ్యోతి)

అలియాబాద్ గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గ్రామ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేత్రపటానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పాలభిషేకం చేశారు. మంగళవారం ఈ సందర్భంగా కంఠం కృష్ణారెడ్డి మాట్లాడుతూ సోమవారం అసెంబ్లీలో మంత్రి శ్రీధరబాబు అలియాబాద్ పేరు కేంద్రంగా బిల్లు పాస్ చెయ్యడం పట్ల కాంగ్రెస్ పార్టీకి గ్రామాల పట్ల ఉన్న అభివృద్దె లఖ్యంగా పనిచేస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి తెలియజేసినట్లు అన్నారు. అలియాబాద్ మునిసిపల్ కావడానికి ప్రత్యేకంగా కృషి చేసిన మేడ్చక్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి. హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రష్ యాదవ్, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు టి.యాదగిరి, బి. మల్లేష్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి రాము, జి నాగమల్ల రెడ్డి, పి. అశోక్, ఎం.ప్రకాష్ గౌడ్, రాంచేందర్ రెడ్డి పి. శ్రీనివాస్, టి నర్సింగరావు టి శివ తదితరులు పాల్గొన్నారు.



# కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి






-శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

-బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

-మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

-ఏసీపి శ్రీరామ్ ఆర్య

నాగర్ కర్నూలు, మార్చి 25 ప్రజా జ్యోతి

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏసీపీ శ్రీరామ్ ఆర్య అన్నారు.రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ మరియు సెక్రటరీ ఆదేశాల మేరకు లీగల్ సే లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీమ్ పై అవగాహన కల్పించడానికి లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్స్ నాగర్ కర్నూల్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో మేడిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏసీపి శ్రీరామ్ ఆర్య బాలల హక్కుల పై వివరిస్తూ 6 సంవత్సరాల నుంచి 14 సంవ పెయింటింగ్,డిబేట్ మరియు పోస్టర్ మేకింగ్ లో పోటీలు నిర్వహించి విజేతలకు శ్రీరామ్ ఆర్య చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు త్యాగరాజు గౌడ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొలువుల జాతర



-నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన ధ్యేయంగా ముందుకెళ్తాం

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

-విజయవంతమైన సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా

కల్వకుర్తి, మార్చ్ 25 (ప్రజా జ్యోతి)

కల్వకుర్తి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన ద్యేయంగా ముందుకెళ్తున్నామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో 68 పైచిలుకు కంపెనీలు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొన్నాయి ఈ జాబ్ మేల కి 2500 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరవ్వగా ఉద్యోగాలకు ఎంపికైన 230 మంది అభ్యర్థులకు తక్షణమే ఆఫర్ లెటర్ అందజేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన ధ్యేయంగా ముందుకెళ్తున్నామని నియోజకవర్గంలో దాదాపు పదివేల యువతకు ఉద్యోగాల అవకాశాలు అందించేందుకే ప్రతి దినం పనిచేస్తున్నామని వారు తెలిపారు. కల్వకుర్తి ప్రాంత యువత కోసమై ప్రతి సంవత్సరం కూడా సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా కార్యక్రమం కొనసాగుతుందని తెలియజేస్తూ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులందరికీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సుభాషిని, వారితోపాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజ్, శ్రీను నాయక్, శివ గౌడ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# కెపిహెచ్బిలో ఆగని అక్రమ నిర్మాణాలు

**-జిహెచ్ఎంసి అనుమతులు ఒకలా నిర్మాణాలు మరొకలా**
**-ఆరు అంతస్తులు నిర్మిస్తున్న చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు**
**-అధికారులతో నిర్మాణదారులు కుమ్మకు**
**-బల్దియా ఆదాయానికి భారీ మొత్తంలో గండి**
**-ఈ అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేస్తారా...?**

కూకట్ పల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి):



మూసాపేట్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తుంగలో తొక్కి అంతస్తుల మీద అంతస్తులు నిర్మిస్తూ అధికారులకు సవాల్ విసురుతున్నారు. మూసాపేట్ సర్కిల్ లోని టౌన్‌ప్లానింగ్ అధికారుల మౌనాన్ని ఆసరాగా చేసుకుని సాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు సైతం మిన్న కుండిపోవడం విస్మయం కలిగిస్తుంది. ప్రధానంగా మూసాపేట్ సర్కిల్, కెపిహెచ్బి డివిజన్ పరిధిలో అడుగడుగునా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇటీవల కాలంలో కొన్ని ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతూ, వ్యాపార వాణిజ్య కేంద్రాలుగా మారుస్తున్నారు. ప్రధానంగా జీప్లస్ -1 , జిప్లస్ -2 అనుమతులు తీసుకుని అదనపు అంతస్తుల తోపాటు పెంట్‌హౌస్లు, అనుమతులు లేకుండా సెల్లార్లు నిర్మిస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం శోచనీయం. మరోవైపు ఎలాంటి అనుమతులు లేకుండా సాగుతున్న నిర్మాణాల పట్ల అధికారులు ఉదాసీన వైఖరిని అవలంభిస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి . కెపిహెచ్బి డివిజన్ లో ఆగని అక్రమ నిర్మాణాలు..మూసాపేట్ సర్కిల్ పరిధిలోని కెపిహెచ్బి డివిజన్ ప్రాంతంలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చోటు చేసుకుంటున్నప్పటికీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆయా ప్రాంతాల్లో అనుమతులకు మించి అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా అధికారులే వత్తాసు పలుకుతున్నారన్న విమర్శలు లేకపోలేదు.



ఎమ్ఐ జి 2 196 లో జరుగుతున్న అక్రమ నిర్మాణం జిహెచ్ఎంసి అనుమతులు కొంత తీసుకుని ఏకంగా ఆకాశానంటే ఆరు అంతస్తులు నిర్మిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులు సంబంధిత నిర్మాణదారులతో కుమ్మక్కై ఫ్లోర్ కింత అని అమ్యమ్యాలు తీసుకొని అక్రమ నిర్మాణాలకు వత్తాసుపలుకుతున్నారని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. జేబులు నింపుకుంటున్న కిందిస్థాయి సిబ్బంది... మూసాపేట్ సర్కిల్ పరిధిలోని డివిజన్లలో టౌన్ ప్లానింగ్ విభాగంలో అనధికారికంగా విధులు నిర్వహిస్తున్న కొంతమంది తమ జేబులు నిపంపు కోవడంలో సిద్ధహస్తులుగా మారారనే అరోపణలు వెలువెత్తుతున్నాయి. ఏకంగా టౌన్ ప్లానింగ్ అధికారులకే ఎగనామం పెడుతూ పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసింది. అంతస్తుకింత, పెంట్‌హౌసు, సెల్లార్ కి ఇంత అంటూ లెక్కలు కట్టి అందినకాడికి దండుకుంటున్నారని తెలుస్తోంది. ఆయా డివిజన్లలో అక్రమ నిర్మిణాలను ప్రోత్సహించే విధంగా వ్యవహరి స్తున్న అనధికార సిబ్బందిపై చర్యలు తీసుకోకపోగా వారికే ఇటీవల కాలంలో ప్రధాన బాధ్యతలను అప్పగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తుండడం కొసమెరుపు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి అక్రమాల కు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు .

# అరుదైన ఛాంపియన్ షిప్ దక్కించుకున్న శ్రీ చైతన్య ఖల్సా బ్రాంచ్






**-అధ్యాపకులు విద్యార్థులకు ఏజీఎం సతీష్ అభినందనలు**

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 25 (ప్రజా జ్యోతి)

శ్రమకు పట్టుదల తోడైతే విజయం నల్లేరు మీద నడకవుతుందని, సాధించాలనే తపన మనసు లోతుల్లో బలంగా ఉండి అందుకు తగిన ప్రోత్సాహం లభిస్తే అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చు అనేందుకు హయత్ నగర్ ఖల్స బ్రాంచ్ శ్రీ చైతన్య అధ్యాపక బృందం,విద్యార్థులే ఒక మంచి ఉదాహరణ అని, విద్యార్థులకు చదువుతోపాటు క్రీడా పోటీల్లో నైపుణ్యం అవసరమని,ఆ దిశగా శ్రీ చైతన్య విద్యా సంస్థలు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాయని. పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అని గతంలో ఒక కవి అన్నారని,క్రీడా పోటీల్లో పాల్గొంటే పోయేదేముంది ఓరల్ ఛాంపియన్షిప్ దక్కించుకోవడం తప్ప అంటూ దిల్ సుఖ్ నగర్ జోన్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ చమత్కరించారు.డాక్టర్ బి. ఎస్.రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్ ఆధ్వర్యంలో హయత్ నగర్ శ్రీ చైతన్య కల్స బ్రాంచ్ స్కూల్ ప్రాంగణంలో ఈ నెల 23 నుండి 24 వరకు రెండు రోజులపాటు క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ క్రీడా పోటీల్లో కల్స బ్రాంచ్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి అరుదైన ఓరల్ ఛాంపియన్ షిప్ బహుమతిని చేజిక్కించుకున్నారు.ఈ కార్యక్రమానికి ఏజీఎం సతీష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు .అనంతరం ఆల్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ మాట్లాడుతూ21 బ్రాంచ్ ల శ్రీ చైతన్య విద్యా సంస్థల విద్యార్థులు 32 రకాల క్రీడల్లో పాల్గొనగా హయత్ నగర్ కల్సా బ్రాంచ్ విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడల్లో అత్యద్భుత ప్రతిభ కనబరిచి విజయ తీరాలను చేరుకున్నారని.అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచేందుకు గత మూడు నెలలుగా విద్యార్థులు క్రీడా పోటీలపై దృష్టి సారించి కఠోర శ్రమతో శిక్షణ పొందారని నేడు వారి శ్రమకు తగిన ఫలితం దక్కినందుకు గర్వంగా ఉందన్నారు.అనంతరం క్రీడా పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏజీఎం సతీష్,స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్మయి తో బహుమతులను అందజేశారు. కన్నుల పండుగగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రీజినల్ ఇన్చార్జీలు వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్ రవి, శ్రీ చైతన్య కల్స బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీమతి జె.కిరణ్మయి, ఏవో శేఖర్,డీన్ ఉమాకాంత్, ఇన్చార్జి రాజశేఖర్, ప్రైమరీ ఇన్చార్జి విజయలక్ష్మి, జోనల్ పిఈటి. మాస్టర్స్ అయోధ్య, అమీన్ బాబా, స్కూల్ పిఈటి మాస్టర్స్ వంశీ, అనురాధ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీకి పూర్వవైభవం తీసుకురావాలి

**- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, రాష్ట్ర పొలిట్బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహ్ములు..**



మొయినాబాద్ మార్చ్ 25 ( ప్రజా జ్యోతి)

తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకు వచ్చేందుకుపార్టీ శ్రేణుల కష్టపడి పనిచేయాలని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, రాష్ట్ర పొలిట్బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహ్ములు సూచించారు. ఇప్పుడున్న రాజకీయాలు బాగా లేవని, యువతను రాజకీయాల్లోకి తీసుకువస్తే మార్పుసాధ్యమవుతుందన్నారు. మొయినాబాద్ మండల టీటీడీపీ ఇంచార్జ్ ఎల్గని యాదయ్య గౌడ్ మంగళవారం షాద్ నగర్ బక్కని నర్సింహ్ములును ఆయన ఇంట్లో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. వచ్చే స్థానిక సం స్థల ఎన్నికల్లో యువతకు అవకాశాలు కల్పిస్తే రాజకీయాల్లో మార్పు సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం అందరూ కష్టపడి పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లి పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువెళ్లి తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని సూచించారు.

## జెఎన్టియులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**-బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**




కూకట్ పల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి)

జేఎన్టీయూ లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం జేఎన్టీయూలో నెలకొన్న పలు సమస్యల పైన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, సందీప్ లతో కలిసి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల హాస్టల్ లో మంచినీటి సమస్యలు మరియు మెస్ సమస్యలను, బి బి ఏ, ఎంబీఏ కోర్సులకు సంబంధించిన సమస్యలను అలాగే స్పోర్ట్స్ మెటీరియల్ పైన వీసీని కలవడం జరిగిందన్నారు. విసి గారు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అలాగే యూనివర్సిటీలో ధర్నాలు చేయొద్దని సర్కులర్ జారీ చేసిన విధానం సరైనది కాదని విద్యార్థులకు సమస్యల మీద ప్రశ్నించే అవకాశాన్ని యూనివర్సిటీ వేదికల మీద తప్పకుండా కల్పించాలని విసి ని కోరితే రాజకీయపరమైన అంశాలు తప్ప విద్య రంగ సమస్యలపై ఆంక్షలు లేకుండా చూస్తామని చెప్పారని అన్నారు. యూనివర్సిటీకి సంబంధించిన అనేక అంశాలపై విసి తో మాట్లాడడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏత్తరి రమేష్, రంజిత్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

## యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులేషన్స్ బిల్ ఎన్ ఈ పి 2020 ని వెంటనే రద్దు చెయ్యాలి

**-ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్**




**కూకట్ పల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :**

యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులేషన్స్ బిల్ ఎన్ ఈ పి 2020 ని వెంటనే రద్దు చెయ్యాలని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ అన్నారు. మంగళవారం న్యూఢిల్లీ ఢిల్లీ వేదికగా బిజెపి ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు అయినటువంటి యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులేషన్, ఎన్ ఈ పి 2020 రద్దు చేయడానికి, పేపర్ లీకులను ఆపి విద్యార్థుల భవిష్యత్తును రక్షించాలని ప్రధాన డిమాండ్లతో అఖిలపక్ష విద్యార్థి సంఘాలతో ఢిల్లీ జంతర్ మంతర్ లో నిర్వహించిన పార్లమెంట్ మార్చ్ కార్యక్రమానికి తెలంగాణ నుంచి గొల్ల జాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎన్ఎస్యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి కి, లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కి మద్దతుగా నిలిచి బిజెపి ప్రభుత్వం తెచ్చిన యూజీసీ డ్రాఫ్ట్ బిల్ నే తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో ఈ పోరాటం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమానికి మన్నె జీవన్, ఎం.సాయి కిరణ్ అనూప్ ఉనియాల్, చింటూ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నూతనంగా ఏర్పాటు చేసిన షెడ్డు కు శంకుస్థాపన

**-కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :**




కూకట్ పల్లి నియోజక వర్గంలోని దయార్ గూడ లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సింగూర్ పాండు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న షెడ్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తో కలసి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షెడ్ ఏర్పాటుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో దయార్ గూడ అంబేద్కర్ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధూప దీప నైవేద్యం అర్చక సంఘం జిల్లా అధ్యక్షులుగా మడుపతి అడివయ్య స్వామి





**-ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు**
**-ప్రతి దేవాలయంలో ధూప దీప నైవేద్యం ఉండాలి**
**-అర్చక స్వాములకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి**
**-అర్చక స్వాములకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత ఉండాలి**
**-ధూప దీప నైవేద్యం అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు మడుపతి అడివయ్య స్వామి**

**సంగారెడ్డి , మార్చ్ 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

జిల్లాలోని ప్రతి దేవాలయంలో ప్రతినిత్యం ధూప దీప నైవేద్యం ఉండాలని, అందుకు ప్రభుత్వం సహకరిస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని ధూప దీప నైవేద్యం అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు మడుపతి అడివయ్య స్వామి అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల హనుమాన్, శివాలయ దేవాలయం ప్రాంగణంలో గల కళ్యాణమండపంలో మంగళవారం ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ , సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ మాజీ అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా వాసుదేవ శర్మ మాట్లాడుతూ అర్చక వృత్తి చాలా పవిత్రమైనదని దానిని సాంప్రదాయ బద్ధంగా కొనసాగించాలని, అందరికీ భక్తి భావనలు పెంపొందించాలని సూచించారు. వీరశైవ లింగాయత్ జిల్లా మాజీ అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్ మాట్లాడుతూ సమాజంలో సాంప్రదయాన్ని కొనసాగించాలని, తన చిన్ననాటి స్మృతులను వివరిస్తూ గురు సాంప్రదాయం ఆచార వ్యవహారాలను, గురువులను గౌరవించడం నేటి సమాజంలో ఎంతో అవసరమని సూచించారు. మహాత్మ బసవేశ్వరుడు బోధించిన విధంగా కాయకమే కైలాసమని నానుడితో అందరూ ముందుకు సాగాలన్నారు. అలాగే తన హయాంలో త్వరలోనే జగద్గురువులతో మరియు 3 వేల మంది అర్చక స్వాములతో సంగారెడ్డిలో పెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఆయన వివరించారు. అనంతరం అర్చక సంఘం



నూతన జిల్లా అధ్యక్షులు మడపతి అడివయ్య స్వామి మాట్లాడుతూ అర్చక స్వాములు తమకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడిన తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. తమ దృష్టికి తెచ్చిన ఇబ్బందులను రాష్ట్ర కమిటీతో వివరించి అర్చక సంఘ స్వాముల సంక్షేమం గురించి ఎల్లప్పుడు పాటు పడతానని ఆయన హామీని ఇచ్చారు. ఈ నూతన కమిటీలో మండలాల వారిగా కన్వీనర్ను నియమిస్తున్నట్టు అందుకు తగిన ఏర్పాట్లను చేస్తున్నట్టు ఆయన తెలిపారు. తన హయాంలో ఎవరికి ఇబ్బందిగా లేకుండా నడుచుకొని అర్చక స్వాముల శ్రేయస్ గురించి పాటుపడతానన్నారు. అలాగే అర్చక స్వాములకు ప్రభుత్వం నుండి ఐడి కార్డులు ఇప్పించాలని, అలాగే కనీస వేతనం ఉద్యోగ భద్రత కూడా ఉండాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సంగారెడ్డి లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ను కలిసి అర్చక బృందం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులతో పాటు పలు మండలాల నుంచి వచ్చినటువంటి అర్చక స్వాములు, రాజశేఖర్ శర్మ, శంభు ప్రసాద్ స్వామి, గిరిధర శర్మ, లతోపాటు వీరశైవ లింగాయత్ నాయకులు అశోక రాజ్ , భరతప్ప, అశోక్ బాబు, శివరాజ్ పాటిల్ , గణేష్ పాటిల్ , అమర్నాథ్ , అర్చన , కరుణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో నీటి ఎద్దటి నివారణ కొరకు ప్రత్యేక చర్యలు. కమిషనర్ జగ్జీవన్

**కల్హే ర్.25. మార్చి. ట ప్రజా జ్యోతి**



సంగారెడ్డి జిల్లాలోని ఖేడ్ మున్సిపాలిటీలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నారాయణఖేడ్ పురపాలక సంఘం కమిషనర్ జగ్జీవన్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఇందాత్ కాలనీతో పాటు పలు కాలనీలలో పర్యటించి కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఇందాత్ కాలనీలో నీటి ఎద్దడి ఉందని కాలనీవాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలానికి ముందే భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో నీటి ఎద్దడి ఏర్పడిందన్నారు.ప్రతరోజు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తున్నామని,నీటి ఎద్దడి ఎక్కువ ఉన్నచోట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా నీటి ఎద్దడి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇందాత్ కాలనీవాసులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరడంతో ట్యాంకర్ ద్వారా ఇంటికి ఒక డ్రమ్ము అందిస్తామని తెలిపారు. నీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కొరినవెంటనే ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేసిన కమిషనర్ కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్పొరేట్ కళాశాలల దోపిడిని అరికట్టాలి

**- మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్**

**చేవెళ్ల, మార్చ్ 25(ప్రజా జ్యోతి):**

కార్పొరేట్ కళాశాల దోపిడిని అరికట్టాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ అన్నారు. మంగళవారం హైదరాబాదు, అబిడ్స్ లో గల రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భూక్య నాయక్ కు అనుమతులేని ప్రైవేటు కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మహేష్ వినతిపత్రం




అందజేశారు. అనంతరం మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలోని గల ప్రైవేట్ కళాశాలలు విద్యా సంవత్సరానికి ముందే ప్రవేశాలు తీసుకుంటున్నారని అన్నారు. కోచింగ్ మరియు కార్పొరేటు విద్య అనేది మోజులో విద్యను వ్యాపారంగా మారుస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలు యదేచ్ఛగా నడుపుతున్న కళాశాల అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలను నియంత్రించకపోవడం వల్ల విద్యార్థులకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## కొబ్బరికాయల వేలం పాటను దక్కించుకున్న విష్ణుమూర్తి

**-గత ఏడాది కంటే 56 వేలు అధికం**

**-వెల్లడించిన దేవదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్**



**తాండూర్ మార్చి 25 ప్రజా జ్యోతి:-**

తాండూరు పట్టణంలోని శ్రీ బావిగీ భద్రేశ్వర జాతర ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన కొబ్బరికాయల వేలం పాటలో మహబూబ్నగర్ జిల్లా అల్లీపూర్ వాసి విష్ణుమూర్తి అనే వ్యక్తి భద్రేశ్వర దేవాలయంలో జరిగిన వేలం పాటలో పాల్గొని అత్యధికంగా పాట పాడి సొంతం చేసుకున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది జాతర ఉత్సవాలలో ఒక లక్ష 6 వేలకు కొబ్బరికాయల విక్రయానికి వేలంపాటలో దక్కించుకోగా ప్రస్తుతం రూ 1లక్ష 61వేలు పలికిందని చెప్పారు. ఇట్టి వేలంపాటలో అందరికంటే ఎక్కువ పాట పాడిన వ్యక్తి విష్ణుమూర్తికి కొబ్బరికాయల విక్రయం చేసుకొనుటకు దేవదాయ శాఖ కమిటీ ద్వారా నిర్ణయించడం జరిగిందని చెప్పారు. జాతర ఉత్సవాలు ముగిసే వరకు కొబ్బరికాయల విక్రయాలు జరుపుకుంటారని తెలిపారు. ఇట్టి వేలం పాటలో తాండూరు పట్టణానికి చెందిన పలువురు వ్యాపారులు. ఆలయ కమిటీ చైర్మన్,సభ్యులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల హక్కులకు భంగం కలిగిస్తే ఊరుకోం

**-అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన ఆశ వర్కర్లు**

**-ఆశ వర్కర్లకు 18 వేల వేతనం చెల్లించాలి**

**-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్**

**తాండూర్ మార్చి 25 ప్రజా జ్యోతి :-**

ఆశా వర్కర్ల హక్కులకు భంగం కలిగిస్తే ఊరుకోమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాండూర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆశా వర్కర్లకు రూ 18వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ నేడు చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు పిలుపు ఇచ్చారని చెప్పారు. చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా 23 తేదీ నుంచే అర్ధ రాత్రి వేల ఆశా వర్కర్లను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని విమర్శించారు. ఆశ వర్కర్లు చేస్తున్న శ్రమ



ఫలితానికి వేతనం చెల్లించేందుకు ప్రభుత్వానికి అడిగే హక్కు కూడా లేదా అంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గ ఆశ వర్కర్లు అనిత, రాజేశ్వరి, రాధమ్మ, అరుణ,జగదేవి, శ్రీదేవి, లక్ష్మి, శోభ, హేమలత, కౌసల్య, రమాదేవి,మంగమ్మ, మున్ని, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## "ఢిల్లీలో సంసద్ ఘోరావ్"...పార్లమెంట్ ముట్టడికి పరిగి కాంగ్రెస్ నాయకులు

**పరిగి, మార్చి 25 (ప్రజాజ్యోతి):**

బీజేపీ నియంతృత్వ పోకడలకి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ అలాగే ఇంచార్జి కృష్ణా అల్లవారు ఆదేశాల మేరకి తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపుమేరకు నేడు ఢిల్లీలో సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి పరిగి నియోజకవర్గం నుండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి జగన్ ఆధ్వర్యంలో ఢిల్లీకి నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగడ్డపల్లి జగన్, యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్దన్, గండీడ్ మండల అధ్యక్షులు సైతేజ రెడ్డి , పరిగి మండల ఉపాధ్యక్షులు వివేక గౌతమ్ స్వచ్ఛందంగా ఢిల్లీకి వెళ్ళారని యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ తెలిపారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులను ఆదుకొని ఉద్యోగాలు విడుదల చేస్తామని చెప్పి ఇప్పటికీ విడుదల చేయకపోవడంపై తెలంగాణ రాష్ట్రానికి సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు అని చెప్పి ఇప్పటికి ఇవ్వకపోవడం పై అదే విధంగా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని యువజన కాంగ్రెస్ నాయకులు పార్లమెంటు ముట్టడికి పిలుపు ఇవ్వడంతో ఢిల్లీలోనే



యూత్ కాంగ్రెస్ ఆఫీస్ నుండి ర్యాలీగా రావడంతో జంతర్ మంతర్ ధర్నా చౌక్ వద్ద పోలీసు బలగాలు చుట్టుముట్టి అరెస్టు చేయడం జరిగిందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేయాలని యూత్ కాంగ్రెస్ పరిగి నియోజకవర్గ అధ్యక్షులు జగన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ డిమాండ్ చేయడం జరిగింది. లేనియెడల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని అన్నారు.

# పారిశ్రామిక పార్కుకు భూములిచ్చేందుకు సమ్మతి తెలిపిన రైతులకు నష్టపరిహారం ఇస్తున్నాం



**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 25(ప్రజా జ్యోతి):**

పారిశ్రామిక పార్క్ కు భూములను ఇచ్చేందుకు సమ్మతి తెలిపిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళ వారము కలెక్టరేట్ సమావేశం హాలు నందు జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన దుద్యాల మండలం హకీం పెట కు సంబంధించి 114 మంది రైతులతో సంప్రదింపులు కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హకీం పెట్ గ్రామంలో మొత్తం పట్టా భూమి 146 .34 గుంటల భూమి ఉందని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన రైతులతో అగ్రిమెంటు తీసుకొని ముందుకు వేళతామన్నారు. జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ నిర్ణయం ప్రకారము అవార్డు, చెక్ డిస్ట్రిబ్యూషన్ ఉంటుందన్నారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఒకే విడత లో చెక్కుల ద్వారా నష్ట పరిహారాన్ని చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, అర్హత మేరకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ , తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్ అండ్ బి ఇ ఇ శ్రీధర్ రెడ్డి , టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓ.వి.టీ. శారద, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, దుద్యాల మండలం తహసిల్దార్ కిషన్, హకీంపేట రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి సమస్య పరిష్కారానికి కాగ్న నదే ప్రత్యామ్నాయం

**-నూతన పంపుహౌస్ ఏర్పాటుకు అనుమతించండి**
**-నీటి ముంపును నివారించేందుకు చిలుక వాగు ప్రక్షాళన అవసరం**
**-అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**
**-సానుకూలంగా స్పందించిన మంత్రి సురేఖ**
**-జనాభాను మించిన వలస కార్మికులు ఉన్నారు**
**-గత పాలకుల తప్పిదంతో అన్ని సమస్యలే**
**-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూర్ మార్చి25 ప్రజా జ్యోతి :-**

తాండూరు మున్సిపాలిటీ తో పాటు మంచినీటి సరఫరా, చిలక వాగు ప్రక్షాళన వంటి కీలక అంశాలపై అసెంబ్లీ సమావేశంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ద్వారా తాండూరు సమస్యలపై మరోసారి అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించడంతో రాష్ట్ర మంత్రులను తాండూరు వైపు మళ్ళించినట్లు చేశాడు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి . అంతేకాకుండా తాండూరు మున్సిపల్ పరిధిలో స్థానికులతో పాటు వలసదారులతో లక్షకు పైగా జనాభా నివసిస్తున్నారని అందరికీ కూడా మంచినీటి సదుపాయం కల్పించేందుకు తాండూరు పట్టణ శివారులోని కాగ్న నదిలో నూతన పంప్ హౌస్ లో కొత్త మోటర్లను అమర్చడంతోపాటు తాండూర్ పట్టణం వరకు నూతన పైపులైను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం తాండూరు ప్రాంతానికి సరఫరా అవుతున్న మిషన్ భగీరథ తాగునీరు సరిపడెంతగా రావడంలేదని చెప్పారు. ఇతర జిల్లాల నుండి వస్తున్న మిషన్ భగీరథ సరఫరా ఏ క్షణమైన ఆగితే పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు . అయితే గతంలో కాగ్నానదిలోని పంపుహౌస్ ల ద్వారా తాగునీరు సరఫరా జరిగేదని 50 ఏండ్ల క్రితం ఏర్పాటు చేసిన పంపుహౌస్ లో మరమ్మతులకు గురైన మోటార్లను రిపేర్ చేయాల్సి వస్తే ఇతర రాష్ట్రాలపై ఆధారపడవలసిన అవసరం వస్తుందన్నారు. నూతన పైపులైన్లు, మోటర్లు అమర్చితే తాండూరు పట్టణవాసులకు శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. పురాతన మోటార్ల మరమ్మత్తులకు సామాగ్రి కావాలంటే బోపాల్, హర్యానా వంటి రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున ప్రభుత్వం తక్షణమే తాండూరు ప్రాంతంలో తాగునీటి సమస్య లేకుండా చూసేందుకు నూతన పంపుహౌస్ కొత్త పైపులైన్ , మోటార్లు మంజూరు చేసేందుకు సంబంధిత మంత్రి ద్వారా నిధులు విడుదల చేయాల్సిందిగా కోరారు. అదేవిధంగా చిలుక వాగు పూర్తిగా ఆక్రమించుకోవడంతో వర్షాకాలంలో నీటిముంపుకు గురవుతున్న అనేక ప్రాంతాల ప్రజలకు పరిష్కార మార్గాన్ని చూపేందుకు చిలుక వాగు ప్రక్షాళన ఎంతో అవసరమన్నారు.


# చేసిన అప్పులను తీర్చుకోలేక పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**మోమిన్ పెట్ మార్చి 25 (ప్రజా జ్యోతి )**



మోమిన్ పేట మండలంలోని అమ్రాది కలాన్ గ్రామానికి చెందిన ఈర్లపల్లి కుమార్ S/o దేవయ్య (42) సంవత్సరంలు అతడు కుటుంబం అవసరాల గురించి అప్పులు చేసి, మరియు అతని కొడుకు యాక్సిడెంట్లో గాయపడినందున అతడికి చికిత్సకై అప్పులు తెచ్చి, అట్టి అప్పులు తీర్చే మార్గం లేక తన్ను తాను బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది తేదీ 23.03.2025 నాడు గడ్డికి కొట్టే ఏదో పురుగుల మందు త్రాగినందున, కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స గురించి ప్రైవేటు ఆసుపత్రిలో చూయించి డాక్టర్ సలహా మేరకు హైదరాబాదులోని ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తేదీ 24.03.2025 నాడు కుమార్ చనిపోయినాడు. మృతుని యొక్క భార్యయగు ఈర్లపల్లి యాదమ్మ దరఖాస్తు మేరకు మోమిన్ పేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ అరవింద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి పరిశోధన కొనసాగించినారు. ఈ సందర్భంగా మోమిన్ పేట పోలీస్ స్టేషన్ ఎస్సై అరవింద్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేసినారు...

# లాభదాయక పంటలు వేయడానికి రైతులు ముందుకు రావాలి





**- పంటలపై రైతులకు అవగాహన సదస్సు.**
**- పట్టు పరిశ్రమ అధికారి శ్రీమతి**
**-వైజయంతి కళ్యాణ్,**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి 25(ప్రజా జ్యోతి)**

శ్రీ కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం లోని కూరగాయ పరిశోధన స్థానం మరియు రాష్ట్ర ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ,వికారాబాద్ జిల్లా,వారి ఆధ్వర్యంలో వికారాబాద్ మండలం మదనపల్లి గ్రామములో ఔత్సాహిక చేమ దుంప మరియు మోరంగడ్డ మహిళా ఎస్సీ రైతులకు అవగాహన సదస్సు మరియు దుంప విత్తన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ మరియు ఉద్యానవన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, మహిళా ఎస్సీ రైతులకు మంగళవారం నాడు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో వికారాబాద్ నియోజకవర్గ ఉద్యానవన శాఖ మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీమతి వైజయంతి కళ్యాణ్ పాల్గొని మాట్లాడుతూ..... తెలంగాణలో చేమగడ్డ (కాలోకేసియా) మరియు మొరంగడ్డ (స్వీట్ పొటాటో)చాలా ముఖ్యమైనదని అన్నారు.తెలంగాణలో కేవలం రంగారెడ్డి జిల్లాలో మాత్రమే చేమగడ్డ సాగు చేయబడుతుందని చెప్పుకొచ్చారు. వికారాబాద్ పట్టణం పరిసర ప్రాంతం లోని అత్వెల్లీ,కొంపల్లి, మదనపల్లి,ఎర్రవల్లి మరియు పులమద్ది గ్రామాల్లోని భూములు వాతావరణం ఈ దుంప పంటలకు అనుకూలం.హైదరాబాద్ కి సమీపాన ఉండడం వలన కూరగాయల సాగు చేపట్టవచ్చు అని చెప్పారు.శివరాత్రి,రంజాన్ పండుగ సమయాల్లో మొరంగడ్డ (స్వీట్ పొటాటో) కు మంచి డిమాండ్ ఉంటుందని అన్నారు.లాభదాయక పంటలు వేయడానికి రైతులు ముందుకు రావాలని ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను, పథకాలను అందిపుచ్చుకోవాలి అని రైతులను కోరారు.శ్రీ కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం లోని కూరగాయ పరిశోధన స్థానం, రాజేంద్రనగర్ శాస్త్రవేత్త డాక్టర్ వి. సురేష్,మాట్లాడుతూ....చేమగడ్డ మరియు మొరం గడ్డ సాగు వాటి యాజమాన్య పద్ధతులు గురుంచి వివరించారు.ఇవి పిండి పదార్థములను,ఖనిజాలను కలిగి, విటమిన్ ఎ మరియు బిలను కలిగి ఉంటుందని,మానవ పోషణలో ముఖ్యమైన పాత్ర వహిస్తుందని చెప్పారు.తక్కువ కాల పరిమితి లో ఎక్కువ ఉత్పత్తిని ఇచ్చే ఈ కూరలను కూర గాను, పచ్చికూరగాను,ఆకులను పశువుల దాణా గాను మరియు ఆల్కహాల్ తయారీ లోనూ ఉపయోగిస్తారని తెలిపారు.దుంప రైతులకు సాగులో సలహాలు,సూచనలు అందించినారు.ఇవి ఉష్ణ మండల పంటలు,ఈ పంటకు ఎప్పుడూ తేమ భూమిలో అధికంగా ఉండాలని వివరించారు.నేలలు,వాటి తయారీ ని వివరించారు.తెలంగాణలో చేమగడ్డ ఫిబ్రవరి నుండి ఏప్రిల్ వరకు నాటడానికి అనుకూలమని తెలిపారు. మంచి పద్దతులతో తోటను నాటినచో మంచి దిగుబడిని పొందవచ్చును అని అన్నారు.మార్కెట్ లో వీటికి ఏ ఇబ్బంది లేని మార్కెట్ సదుపాయాలు కలవని తెలిపారు.శాస్త్రవేత్త డాక్టర్ వీర సురేష్ మాట్లాడుతూ.....చేమదుంపలోనీ శతముఖి,భావపురి వంటి రకాలు, వాటి దిగుబడి నీ వివరించారు.అలాగే మొరంగడ్డ లోని సామ్రాట్, కిరణ్ రకాలు, వాటి దిగుబడిని తెలిపారు.చేమదుంప పంట దుంపలతో,మొరంగడ్డ పంట తీగలతో నాటబడుతుందని చెప్పారు.ఈ పంటల్లో చేపట్టాల్సిన అంతరకృషి చర్యలు, వేసుకోదగిన అంతర్పంటలు,కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు.ఈ పంటల్లో విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి, వీటితో తయారు చేసుకొనే పదార్థాల గురించి వివరించారు.రైతులు కూడా మాట్లాడుతూ...తమ అనుభవాలు మిగితా రైతులతో పంచుకున్నారు. సదస్సు ముగింపులో రైతులకు చేమగడ్డ విత్తనాలను మరియు మోరంగడ్డ కటింగ్స్ పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో రైతులు హన్మంతు,అశోక్,ఉద్యాన అధికారులు,కూరగాయ పరిశోధన స్థానం,రాజేంద్రనగర్ ఏఈఓ ప్రశాంత్ మరియు కుమార్ మరియు ఇతర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల రుణాలు, పరిసర పరిశుభ్రత అంశాలపై సమావేశం




**పరిగి, మార్చి 25 (ప్రజాజ్యోతి):**

పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా సంఘాల రుణాలు, పరిసర పరిశుభ్రత పలు అంశాలపై పురపాలక కమిషనర్ వెంకటయ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక కమిషనర్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు రుణం పొందిన ప్రతి ఒక్కరూ రుణాలను చెల్లించి మరల రుణాలు తీసుకోవచ్చన్నారు. అనంతరం మహిళలు తమ తమ నివాసం ఉంటున్న ప్రాంతాల్లో పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా పురపాలక పారిశుద్ధ్య వాహనాల్లో వెయ్యాలన్నారు. ఆరు బయట వేసినచో వారిపై కఠిన చర్యలు తీసుకోబడును అన్నారు. పట్టణాన్ని పారిశుద్ధ్య రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు మహిళలు ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక మెగ్మా విభాగం భాగ్యలక్ష్మి వివిధ మహిళా సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవలని పిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు,




**ధారూర్ మర్చి 25(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర సాధకులు,మరియు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారిపై నిరాధారమైన ఆరోపణలు చేశారు.కెసిఆర్ గారికి బీదర్ లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ ఉందని,ఎన్నికల్లో ఆ దొంగ నోట్లు ఓటర్లకు పంపిణీ చేశారని ఆరోపించారు.బండి సంజయ్ ప్రింటింగ్ ప్రెస్ సంబంధించి ఎలాంటి ఆధారాలు ఉన్నా బయట పెట్టాలి,అదే విధంగా ఎక్కడ దొంగ నోట్లు పంపిణీ చేశారో వాస్తవాలను ప్రజలకు తెలపాలని కానీ ఇవన్నీ ఏవీ తెలుపకుండా మా పార్టీ అధ్యక్షునిపై,కేంద్ర మంత్రిగా ఉండి నిరాధార ఆరోపణలు చేశారు.ఈ వ్యాఖ్యలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగా,కెసిఆర్ గారి అభిమానులుగా మా మనసును గాయపరిచాయి.మరియు ఈ వ్యాఖ్యలు బిఆర్ఎస్ పార్టీపై చెడు ప్రభావాన్ని చూపుతున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీకి ఓటేసిన లక్షల మంది మనోభావాలు దెబ్బతిన్నాయి.ఈ వ్యాఖ్యలు కెసిఆర్ గారి పేరు ప్రతిష్ఠలను దిగజార్చే విధంగా ఉన్నాయి.మరియు ఆయన చేసిన వ్యాఖ్యలు రెండు పార్టీలు,రెండు వర్గాల మధ్య వైరుధ్యాలు సృష్టించి,శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయి.చట్ట ప్రకారం ఈ వ్యాఖ్యలు శిక్షార్హమైనవి.కావున బాధ్యతాయుత పదవిలో ఉండి,కెసిఆర్ గారిపై ఆర్థిక పరమైన నిందారోపణలు చేసి,పరువు ప్రతిష్టలు దిగజారేలా మాట్లాడిన బండి సంజయ్ పై కేసు నమోదు చేసి,చట్ట పరమైన చర్యలు తీసుకోగలరని పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,మండల మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు,మండల యువజన విభాగం అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్,పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

**- మారుతీ కిరణ్ బూనేటి తో కేంద్ర మంత్రి జే పి నడ్డా**

**పరిగి, మార్చి 25 (ప్రజాజ్యోతి):**



బీజేపీ జాతీయ అధ్యక్షులు కేంద్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి జేపి నడ్డా ను పార్లమెంట్ లోని వారి ఆఫీసులో బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి, భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జేపి నడ్డా మారుతీ కిరణ్ బూనేటి కి పరిగి నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాల్సిందిగా సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

**మోమిన్ పెట్ మార్చి 25 ప్రజా జ్యోతి )**



బంటారం మండలంలోని రొంపల్లి గ్రామానికి చెందిన యువకులు బైకిని నరేష్ వయస్సు 21 సం:లు మరియు మంగలి మనోజ్ కుమార్ వయస్సు 19 సం:లు రొంపల్లి గ్రామం నుండి బైక్ %ూా 11ాావీ% 2797 నంబర్ బైక్ ను నరేష్ నడుపుకుంటూ బైక్ పై ఇద్దరు మోమిన్ పేటకు గ్రామానికి వస్తున్న క్రమంలో మోమిన్ పేట గ్రామ శివారులోని కార్తికేయ కంపెనీ వద్దకు రాగానే తేదీ 24.03.2025 నాటి రాత్రి 9.55 గంటల అందాజకు ఎదురుగా వస్తున్న ఏదో “”గుర్తుతెలియని వాహనం””” దాని డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి బైక్ పై ఉన్న ఇద్దరికీ టక్కురు ఇవ్వగా ఇద్దరు వ్యక్తులకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే చనిపోయారు. మంగలి మనోజ్ యొక్క తల్లి యగు మంగలి సుజాత దరఖాస్తు మేరకు మోమిన్ పేట ఎస్సై అరవింద్ గారు కేసు నమోదు చేసి పరిశోధన చేపట్టినారు. ప్రమాద విషయం తెలుసుకున్న మోమిన్ పేట ఎస్ఐమరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది, మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. వెంకట్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించినారు. ఇట్టి ప్రమాదానికి కారణమైన నేర వాహనం ఆచూకీ గురించి పోలీస్ సిబ్బందిని మూడు టీములు ఏర్పాటు చేసినారు. మృతుల శవాలకు మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పంచనామాలు నిర్వహించి పరిశోధన చేపట్టినారు. ఈ సందర్భంగా మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వెంకట్ గారు మాట్లాడుతూ వాహనాదారులు డ్రైవింగ్ చేసే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించవలెను అని సూచించినారు.

# ముస్లింలకు ఇఫ్తార్ విందు.







**-సామూహిక భోజనాలు చేసినా బిఆర్ఎస్ నాయకులు**
**-పండుగలు సోదర భావంతో జరుపుకోవాలి**
**-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు శ్రీశైల్ రెడ్డి**

**తాండూర్ మార్చి 25 ప్రజా జ్యోతి:-**



వచ్చే నెల జరగనున్న రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. దీంతో తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పట్టణ శివారులోని క్లాసిక్ గార్డెన్స్ లో ముస్లింలకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తండ్రి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి, బాబాయ్ రాష్ట్ర నాయకుడు శ్రీశైల్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా ఆజరయ్యారు. ముస్లింలు నిర్వహించే సంప్రదాయంతో ఉపవాస దీక్షలు విరమింప చేసిన తదుపరి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. తదుపరి ముస్లింలతో కలిసి రాయల్ ఫంక్షనల్లో ముస్లిం మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం మత పేదలను సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి, శ్రీశైల్ రెడ్డి లు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి హాజరు కాకపోవడానికి గల కారణాలను తెలియజేశారు. విదేశి పర్యటనలో ఉన్నందున హాజరుకాలేక పోయారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూర్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నయుం. మాజీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కొడంగల్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**-కోడంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బి. వెంకటయ్య ఎన్నిక**

**కొడంగల్ మార్చ్ 25 ప్రజా జ్యోతి న్యూస్ :**



కోడంగల్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సోమవారం కోర్టు ఆవరణలోని అసోసియేషన్ హాల్ లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఎన్నికల అధికారిగా మధుసూదన్ రెడ్డి వ్యవహరించారు,అధ్యక్షులుగా పి. వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బస్వరాజ్, ప్రధాన కార్యదర్శిగా బి. వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా కె. రమేష్, కోశాధికారిగా శ్రీనివాస్, ఆనంద్, లైబ్రరీయన్ గా బి. కృష్ణయ్య, సంస్కృతిక కార్యదర్శిగా కె. రాములు, ఆటల కార్యదర్శిగా ఎస్డి మోహిద్, మహిళ ప్రతినిధిగా భాగ్యలత లను ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు, నూతన కార్యవర్గాన్ని సీనియర్ న్యాయవాదులు కరుణాకర్ రెడ్డి, ఏవి ఆనంద్, బస్వరాజ్ , మోహిద్ లు అభినందించారు, జూనియర్ న్యాయవాదులకు ఆదర్శంగా తమ పదవి కాలాన్ని కొనసాగించాలని న్యాయవాదులు అన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ ఆశ వర్కర్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

**-ఆశ వర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి**

**-అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ కల్పించాలి**

**-సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్**

**జహీరాబాద్, మార్చ్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )**




అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18000/- ఫిక్స్ వేతనం నిర్ణయించాలని అర్హులైన వారికి ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని, ఇఎస్ఐ, పిఎఫ్ కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమ వారం ఛలో హైదరాబాద్ లో ప్రభుత్వ నిర్బంధం, అరెస్ట్ లకు నిరసనగా ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు రోడ్ పై రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెరుగుతున్న ధరలకు అను గుణంగా జీతాలు పెంచాలని, అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని, ఉద్యమా లను అరెస్టులు, కేసులతో పరిష్కారం చేద్దామని చూడటం అవివేక మని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు నందమ్మ, శ్యామల, శోభ, కవిత తదితరులున్నారు.

# దేవుళ్లనే మోసం చేసిన రేవంత్ రెడ్డికి రైతులను మోసం చేసుడు ఓ లెక్కనా




**-సంపూర్ణ రుణమాఫీ అయ్యేవరకు కాంగ్రెస్ ను నిలదీస్తాం**

**-మెదక్ లో మీడియా సమావేశంలో**

**-మాజీ మంత్రి హరీష్ రావు**

**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 25,**

రైతాంగం కోసం రైతుబంధు, రుణమాఫీపై సంపూర్ణ రుణమాఫీ అయ్యేదాకా కాంగ్రెస్ పార్టీ వెంట పడుతూనే రైతుల పక్షాన ఈ కాంగ్రెస్ ను నిలదీస్తూనే ఉంటామని సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం మెదక్ జిల్లా పార్టీ కార్యాలయం లో మధుసూదనచారి, పారుక్ హుస్సేన్ , ఎర్రోళ్ల శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డి లతో కలిసి పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా తో హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బయట ప్రశ్నిస్తే పోలీసు కేసులు, అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్లు మీ ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని విమర్శించారు. ఇందిరా పార్కు దగ్గర ధర్నాలకు అనుమతించడం కుండా ఆశా వర్కర్లను సొమ్మసిల్లేలా పోలీసులతో కొట్టిస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు లక్షల రుణమాఫీ మీద ప్రభుత్వం చేతులెత్తేసింది,రుణమాఫీ అయినవాళ్లు తక్కువ, కానివాళ్లు ఎక్కువ 6 నెలలైనా ఇప్పటికీ అందరికీ మాఫీ కావడం లేదని ఆరోపించారు.రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి రైతులను మోసం చేసిండు. దేవుళ్లనే మోసం చేసిన రేవంత్ రెడ్డికి రైతులను మోసం చేసుడు ఓ లెక్కనా అడుగడుగునా దగా, అక్కా చెల్లెళ్లకు దగా,నిరుద్యోగులకు దగా రైతులకు దగా, మహిళలకు దగా, ఆసరా



పెన్షన్ దారులకు దగా అసెంబ్లీలో మేం అడుగు తుంటే ప్రతిదాడులు చేస్తున్నరు, సమాధాన మిస్తలేరు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయాన్ని ఎత్తివేసిన్రు రైతులు ఎక్కడి కక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని కార్యకర్తలకు సూచించారు, రుణమాఫీ మీద వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టిన్రు యాసంగి రైతుబంధును ఊరించి, ఊరించి వేస్తున్నరని పేర్కొన్నారు. బడా బడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇస్తున్నరు 14 వేల కోట్లు రైతుబందు ఇవ్వమంటే డబ్బులుండవు.రిటైరైన ఉద్యోగులకు డబ్బులివ్వ మంటే ఉండవు ఇవాళ 25వ తారీఖు, అంగన్ వాడీలకు జీతాలు పడలేదు. 1వ తారీకునే జీతాలిస్తామని చెబుతున్నారు, మాటలే తప్ప చేతలు లేవు. డబ్బుల్లేవంటున్నారు. 20 వేల కోట్లతో హెచ్ఎండీఏలో టెండర్లు ఎట్లా పిలుస్తున్నవు. 15 వేల కోట్లతో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్కు టెంటర్లు ఎట్లా పిలుస్తున్నవు. 7 వేల కోట్లతో జీహెచ్ఎంసీలో టెండర్లు ఎలా పిలుస్తున్నవు? నీ భూములున్న మీ అత్తగారిల్లు ఆమన్ గల్ కు 5 వేల కోట్లతో 10 లైన్ల రోడ్డు ఎలా వేస్తున్నవు. ఫ్యూచర్ సిటీ పేరు మీదవీమా నిరుద్యోగులకు భృతి ఇవ్వమంటే డబ్బుల్లేవు అంటవు రైతుబంధు ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ ఇవ్వమంటే రిటైర్డు ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వమంటే డబ్బులు లేవంటున్నావు ఇదంతా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నరని ఆరోపించారు. ఈ సమావేశం లో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్,బట్టి జగపతి, చంద్రగౌడ్,కంట తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎన్ పి ఆర్ డి మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ గా సి సాయమ్మ ఎన్నిక

**అందోలు, మార్చ్25 (ప్రజాజ్యోతి):**



వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డి) మహిళా వికలాంగుల రాష్ట్ర సదస్సు మార్చి 22,23 తేదీల్లో హైదరాబాద్ లో జరిగింది. 15 జిల్లాల నుండి 100 మంది మహిళా వికలాంగులు హాజరు అయ్యారు. కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ గా సి సాయమ్మ ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా సాయమ్మ సదస్సులో రాష్ట్రంలో మహిళా వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరిగిందని అన్నారు. మహిళా వికలాంగుల సమస్యలపై దశలవారీగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు నిర్వహించాలని, మహిళా వికలాంగులపై వేధింపులు, అత్యాచారాలు అరికట్టాలని, సకలాంగుల మహిళలతో సమానంగా మహిళా వికలాంగులకు అవకాశాలు కల్పించాలని, ఇందిరా మహిళా శక్తి పథకంలో 5శాతం కేటాయించాలని సదస్సు తీర్మానం చేసిందని అన్నారు. ఈ సదస్సులో ఎన్పిఆర్డి మహిళా విభాగం రాష్ట్ర కమిటీ 27మందితో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామానికి చెందిన సి సాయమ్మ రాష్ట్ర కన్వీనర్ గా, పఠాన్ చెరువు నుండి జయలక్ష్మి రాష్ట్ర కో కన్వీనర్ గా, మేరీ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఎన్నిక అయ్యారు.

# ఉపాధి హామీ కూలి మృతి

**-కుప్పానగర్ గ్రామానికి చెందిన చాంద్ బి**

**జహీరాబాద్, మార్చ్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )**



జాతీయ ఉపాధి హామీ పథకం పనికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో కూలి మృతి చెందిన సంఘటన ఝరాసంగం మండలంలో చోటుచేసు కొన్నది.ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామానికి చెందిన చాంద్ బి ఉపాధి హామీ పని ముగించు కొని తిరిగి ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో కుప్పకూలి పడిపోయి అక్కడి కక్కడే మరణించింది. తోటి కూలీలు ఆమె మరణ వార్తను మండల అభివృద్ధి అధికారి సుధాకర్, ఏపీఓ రాజకుమార్ పంచాయతీ కార్యదర్శి స్వప్నకు సమాచారం అందించారు. దీంతో వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర దృక్బంతిని వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ వసంత్ మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించారు. మరణించిన చాంద్ బి కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# ఇసుక డంపుల ఇసుక కుప్పల సీజ్

**-ప్రజావాణిలో ఫిర్యాదు మేరకు సీజ్ కేశమన్న మైనింగ్ అధికారులు,**

**-అక్రమ ఇసుక డంపు చేస్తే కఠిన చర్యలు తప్పవు మైనింగ్ అధికారి మధు కుమార్**

**-ఇసుక కుప్పలను పంచనామ చేసిన మండల ఆర్ ఐ గౌస్ మొయినుద్దీన్**



**రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 24**

రామాయంపేట పట్టణ పరిధిలో ఇసుకను డంపు చేసి అమ్ముతున్న ఇసుక డంప్యార్డ్లపై మంగళవారం మెదక్ జిల్లా మైనింగ్ అధికారులు దాడి చేసి అక్రమ ఇసుక కుప్పలను సీజ్ చేసినట్లు జిల్లా మైనింగ్ అధికారి ఏదీ అసిస్టెంట్ మైనింగ్ అధికారి జువాలజిస్ట్.మధు కుమార్ తెలిపారు ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామాయంపేటలో విచ్చలవిడిగా ఇసుక అక్రమ అమ్మకాలు జరుగుతున్నాయని ప్రజావాణిలో తమకు వచ్చిన ఫిర్యాదు మేరకు ఇసుక డంపులపై దాడి చేయగా నాలుగు డప్పుల్లో మూడు డప్పుల వద్ద అక్రమ ఇసుక లభించింది అన్నారు నాలుగో డబ్బు వద్ద ఎలాంటి ఇసుక గొప్పులు లేవని ఆయన తెలిపారు ఈ ఇసుక డంపులను రామాయంపేట మండల ఆర్ ఐ గౌస్ మైనది పంచనామ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనింగ్ అధికారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## పుల్కల్ మండలంలో కళ్యాణ లక్ష్మీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



పుల్కల్ మార్చి 25 ప్రజాజ్యోతి

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు నేడు పుల్కల్ మండల్ లో MRO ఆఫీస్ లో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం 66 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇద్దరికి ఇవ్వడం జరిగింది.దసుమారు ఏడు లక్షల రూపాయలు వమంజూరు అయ్యాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి, సీనియర్ నాయకులు రాంచందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, బోయిని శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్, %చీూఖ×% అధ్యక్షులు ఇమ్రాన్, మిన్పూర్ మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, విక్రమ్ రవీందర్, శంకర్ నాయక్, రమేష్ నాయక్, ప్రశాంత్, వెంకటేశం, కమల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్, శ్రీనివాస్, మాణిక్యం, బలరాం, యాదగిరి, సురేందర్ గౌడ్, హరీష్, అమెర్, మంజు నాయక్, హరి నాయక్, ప్రభు నాయక్, తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలతో అనర్థాలు

**–మహిళా,శిశు,వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ,**



శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 25:

మెదక్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ ప్రాజెక్టు శివ్వంపేట మండలంలోని కొంతన్ పల్లి గ్రామంలో మల్లన్న జాతరలో అవగాహన సదస్సు నిర్వహించారు జరిగింది.మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత మాట్లాడుతూ మహిళలకు సంబంధించి సమస్యలు ఉంటే నంబర్ 181,పిల్లలకు సంబంధించిన1098 ఫోన్ చేయాలని సూచించారు,ఈ సదస్సులో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి,సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ గురించి,బాల్య వివాహాలు గురించి వివరించడం జరిగింది.ఆడపిల్లలకు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని వారు ఈ సందర్భంలో గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సులోచన పాల్గొనడం జరిగింది.



## యువ జ్యోతి ఆధ్వర్యంలో టీబి వరల్డ్ డే కార్యక్రమం,,,,







**–టిబి వ్యాధి రాకుండా నివారణ కు వివరించిన హెల్త్ ఆఫీసర్ భరత్ కుమార్**

**–సిద్దిపేట ఎన్వైకే సహకారంతో విజయవంతంగా కార్యక్రమం**

రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 24

ప్రపంచంలో టీ బి వ్యాధితో అనేకమంది గతం లో మరణించడం జరిగిందన్నారు ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా ప్రత్యేకమైన వ్యాక్సిన్ తయారుచేసి మందులతో టీబీ వ్యాధిని చాలా వరకు నివారించడం జరిగిందని రామాయంపేట మండల పి హెచ్ ఎస్ హెల్త్ ఆఫీసర్ భరత్ అన్నారు అయినా కానీ జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు కరోనా లాంటి వ్యాధులు రావడానికి టీబిలాంటి వ్యాధులు ఉండడం కూడా ప్రాణాంతక వ్యాధులకు గురవుతారని అన్నారు ముఖ్యంగా తంబాకు పొగాకు సిగరెట్టు గుట్కా పాన్ మసాలా లాంటి వాటితోనే కాకుండా దుమ్ముదులి వాతావరణ కాలుష్యంలో జాగ్రత్తగా ఉండకపోవడం వల్ల ఈ వ్యాధి ఒకరు నుండి మరొకరికి సోగుతుందని అందుకే ఈ వ్యాధిని పూర్తిగా నివారించిన తగు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రులకు ధూమపానం పాన్ మసాలా గుట్కా లాంటి వాడుకున్న నివారించుకోవాలని ఇతవు ఈ పలికారు ఈ కార్యక్రమంలో యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ కోఆర్డినేటర్ సత్యనారాయణ హాస్టల్ మరియు పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు సిద్దిపేట వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సత్యనారాయణ తెలిపారు

## ప్రశ్నించిన ప్రతి చోట విలేకరులకు బెదిరింపులే...





**- అర్ధరాత్రి అక్రమ మట్టి రావా నా టిప్పర్ లారీల సీజ్**

**- అమ్మ తెలియకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న పాలాట గ్రామంలో అర్ధరాత్రి పట్టుకున్న పోలీసు అధికారులు - స్థానికుల వెల్లడి**

**- ఈ విషయంపై మమ్మల్ని ఎందుకు అడగలే అంటూ అధికారుల బెదిరింపులు విలేకరులకు?**

**- మనోహరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్ బెదిరింపు కాల్స్**

మనోహరాబాద్, మార్చ్ 25 ( ప్రజా జ్యోతి )

మండలంలోని అధికారుల నిద్రమత్తు వీడలే అని అంశాలు రాసిన కథనాలు ప్రజా జ్యోతిలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ విషయం దృష్టిలో పెట్టుకొని కొంతమంది అధికారులు బెదిరింపులకు దిగుతున్నారు. సోమవారం అర్ధరాత్రి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నారని సమాచారం పాలాట గ్రామానికి చెందిన కొందరు స్థానికులు తెలపడంతో ఈ విషయమై ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్, మీడియా మిత్రులందరికీ తెలియాలని గ్రూప్లో షేర్ చేసినందుకు ఓ పోలీస్ అధికారి ఫోన్ చేసి ఏకంగా నీకేమైనా తెలుసా సిఐ పట్టకుండా నిజం నిరూపిస్తావా అంటూ పోలీస్ స్టేషన్ రావాలంటూ ప్రజా జ్యోతి విలేఖరి పై బెదిరింపులకు దిగాడు. ఈ విషయమై ప్రజా జ్యోతి విలేకర్ తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఫిర్యాదు చేశారు. శ్రీ రంగా కృష్ణ సానుకూలంగా స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటాము ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టి పలుకు రాళ్లు అలాంటి అంశాలపై మా దృష్టికి తేవాలని విలేఖరికి ధైర్యం చెప్పి ఓదార్చాడు. వీలైనంత త్వరగా మనోహరాబాద్ లో ఉన్న అధికారులను, బదిలీ చేయాలని జర్నలిస్ట్ సంఘాలు కోరుతున్నాయి. లేనియెడల మెదక్ జిల్లా మనోహరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్, ఆయా జనరిస్ సంఘాలతో నిరసనకు దిగే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. అక్రమ మట్టి రవాణా రాయడం తప్పు అధికారులు రాత్రి వేళల్లో పనిచేయకుండా స్థానికంగా ఎందుకు ఉండడం లేదని ప్రశ్నించడం మరో తప్పు అని విధంగా జర్నలిస్టు సంఘాలు ఆలోచిస్తున్నాయి ఇప్పటికైనా పట్టుకున్న అక్రమంగా మట్టితో రవాణా చేస్తున్న లారీ యజమానులపై లారీ లపై కేసు నమోదు చేసి వారిని 24 గంటల్లో కోర్టులో అప్పగించాలని జర్నలిస్ట్ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## జోగిపేట బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సారా వెంకటేశం

అందోలు మార్చి25 (ప్రజా జ్యోతి):



మున్సిఫ్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా న్యాయవాది సారా వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆదేశాల ప్రకారం జోగిపేట కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారిగా న్యాయవాది ఎస్ హెచ్ నారాయణ వర్మ సోమవారం నిర్వహించిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జోగిపేట బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సారా వెంకటేశం జోగిపేట మున్సిఫ్ కోర్ట్ లో సీనియర్ న్యాయవాదులకు బార్ అసోసియేషన్ లోని సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు కృషి చేయాలి







**-రోజు వారి మెనూని పక్కాగా అమలు చేయాలి**
**-మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్**
**-శివ్వంపేట మండల కేంద్రంలో పీహెచ్.సీ,కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలన**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 25**

ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు వైద్యులు,వైద్య సిబ్బంది కృషి చేయాలని,రోజువారి మెనూను పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.మెదక్ జిల్లా శివ్వంపేట మండలం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా శివ్వంపేట మండలంలో దవాఖానలోని ఓపీ రిజిస్టర్ ను తనిఖీ చేశారు.ప్రతి నెలా ప్రభుత్వ,ప్రైవేట్ హాస్పిటల్ లలో అవుతున్న ప్రసవాల పై వివరాలు.కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు గర్భిణులు ప్రభుత్వ దవాఖానలకు వచ్చేలా అవగాహన కల్పించాలని వివరించారు.ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని,వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు.పురుషుల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు.ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు,వైద్యం అందుతున్నదా,డాక్టర్ లు వస్తున్నారా,రోజులో ఎన్ని సార్లు వస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు,ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని,వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు.అనంతరం మండలంలో కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు ముందుగా విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి స్టోర్ రూమ్ లో పప్పు దినుసులు,కూరగాయలు నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని,నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని, సమయానుగుణంగా రుచికరమైన పోషకాహారాన్ని విద్యార్థినిలకు ఇవ్వాలని అన్నారు,ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేసి,సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు,అనంతరం తరగతి గదులలో విద్యార్థినిల విద్య సామర్థ్యాలను ప్రశ్నలతో జవాబులతో పరీక్షించారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని,విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో సమాజం బాగుపడుతుందని తెలిపారు, ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.కస్తూరిబా గాంధీ విద్యాలయం పరిశుభ్రతకు, విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత పై దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, కస్తూరిబా గాంధీ విద్యాలయం మున్సిపల్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధి కల్పనలో ప్రధానిగా మోదీ విఫలం

**-సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిందం శశికాంత్**




**రాయపోల్ మార్చి 25 ప్రజా జ్యోతి:**

దేశంలో నెలకొన్న నిరుద్యోగంపై, నియంతృత్వ ప్రభుత్వంపై నిరసిస్తూ జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు దుబ్బాక నియోకవర్గం నుంచి యువజన కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లి ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సంధర్భంగా సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సిందం శశికాంత్ మాట్లాడుతూ నిరుద్యోగంపై, నియంతృత్వ ప్రభుత్వంపై వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ పక్షాన పోరాటం కొనసాగిస్తామన్నారు. ఉద్యోగ కల్పనలో భాజపా ప్రభుత్వం విఫలమైందని భవిష్యత్తులో నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. మోడీ నియంతృత్వ ధోరణిని వీడి ఉద్యోగ కల్పన కోసం కృషి చేయాలన్నారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రధాని మోదీ ప్రకటించింది డాంబికమేనని ఎద్దేవా చేశారు. విదేశీ పరిశ్రమలను రప్పించి యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించటంలో కేంద్రానికి విధానమే లేదన్నారు.మోదీ అసమర్థ నిర్ణయాలు, ఆర్థిక విధానాలతో కొత్త ఉద్యోగాలు రాలేదని, ఉన్న ఉపాధి అవకాశాలకూ ఆయన గండి కొట్టారని మండిపడ్డారు.ఒక వైపు ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా,మరోవైపు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను అందినకాడికి అమ్ముతూ లక్షల ఉద్యోగాలను రద్దు చేస్తున్నారని విమర్శించారు.

# మజీద్ లఅభివృద్ధికి కృషి చేస్తా

**-మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కలిమెద్దీన్**



**తొగుట మార్చ్ 25 (ప్రజా జ్యోతి):**

మైనార్టీల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కల్లి మెద్దీన్ అన్నారు. మంగళవారం రోజున మండల పరిధిలోని తుక్కాపూర్ మజీద్ లో తర్కాశి సంఘం నాయకుల తో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భగా మజీద్ కి గెట్ ఫ్యాన్ లు లేకా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. చెప్పగానే ఆయన వెంటనే మజీద్ కు గేటు 4 ఫ్యాన్ లను అందజేస్తామన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. అనంతరం మైనార్టీ సంఘం నాయకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో. నాయకులు అమీర్. బాబా.మెద్దీన్. మస్తాన్. తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన

**-తాజా మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి**



**తొగుట మార్చ్25 (ప్రజా జ్యోతి) :**

మండలం ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన ఎండీ ఖాసిం అనారోగ్యంతో మృతి చెందిన ఈ విషయం తెలుసుకొని వేల్పుల స్వామి ఆ బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండీ ఖాసిం మృతి చాలా బాధాకరమని ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు బీఆర్ఎస్ గ్రామ యువ నాయకులు భీంరెడ్డి ప్రభాకర్ రెడ్డి బుర్ర ఎల్లా గౌడ్ గజ్వేల్ కిషన్ ఎం డి గౌస్ పాషా జహంగీర్ రజాక్ తదితరులు పాల్గొన్నారు


# మృతురావలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రజక సంఘం నాయకులు

**జగదేవపూర్,మార్చి25(ప్రజాజ్యోతి)**



జగదేవపూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో రాచమల్ల యాదమ్మ (80) అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించిన మండల రజక సంఘం నాయకులు గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాచకొండ యాదగిరి వడ్లకొండ శ్రీనివాస్ రాచమల్ల సీతారాములు రాచమల్ల శ్రీనివాస్ పరదేశి బిక్షపతి రాచమల్ల నర్సింలు రాచమల్ల సత్తయ్య రాచమల్ల కనకయ్య రాచమల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**రాయపోల్ మార్చి 25 ప్రజా జ్యోతి.**

రాయపోల్ మండల పరిధిలోని వీరానగర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సిందం భిక్షయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి ఆత్మకు శాంతి కలగాలని బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఉప్పరి స్వామి మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి, ఉపాధ్యక్షులు ఎండీ అక్బర్ ఖాన్, సినియర్ నాయకులు సాకలి మహిపాల్, సాకలి బాలింగం, గట్ల మహిపాల్, మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కర్యక్రమంలొ గుర్రాల నాగరాజు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ముట్టడించిన జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు



**చేర్యాల ప్రజాజ్యోతి :**

జాతీయ యువజన కాంగ్రెస్ ఉదయ భాను చిబ్ పిలుపు మేరకు జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సూచన మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడిశివచరణ్ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో డిల్లీకి బయలుదేరి పార్లమెంట్ ముట్టడించారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందిగ రాకేష్ కృష్ణ జనగామ జిల్లాయువజన కాంగ్రెస్ ఉపధ్యక్షుడు. చెట్కూరి కమలాకర్ ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని బాబుమాట్లాడుతూ గత ఎన్నికల్లో కేవలం మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాలు అడిగితే విద్యార్థుల చేతులకు సంకెళ్లు వేసి లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. ఈ కేంద్ర ప్రభుత్వ నియంత పాలనకు రాబోయే కాలంలో దేశ ప్రజలు కచ్చితంగా గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరబోయిన ప్రకాష్ చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆరుట్ల వినీత్ బాబు జనగామ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్ పాల్గొన్నారు.

# అగ్రకులాల పేదలకు రాజీవ్ వికాస పథకం అందించడంపై హర్షం

**చేర్యాల (కొమురవెల్లి) ప్రజాజ్యోతి:**

రాజీవ్ వికాస పథకంను అర్హులైన అగ్రకులాల పేద యువకులకు అందించడంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయంపై ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మంకాల నగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి శివకుమార్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కొమురవెల్లిలో మల్లికార్జున స్వామికి పూజలు చేసి అనంతరం ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ వికాస పథకంకు అర్హులైన అగ్రకులాల పేదల కింద రాష్ట్రంలోని అర్హులైన యువకులకు ప్రభుత్వం నాలుగు లక్షల వరకు ఆర్థిక సహాయం చేయనుందని, ఈ పథకంకు మార్చి 17వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానించారని, ఈ పథకం కింద అగ్ర కులాల పేద యువకులు రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగులకు లబ్దిచేకురుతుందని ఇటీవలే ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలిపారని అన్నారు. తాజాగా ఈ పథకంలోని అగ్రకులాల్లోనే పేదలకు కూడా ఈ ప్రభుత్వం అవకాశం కల్పించడం, రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు ఈబీసీ



యూనిట్లను నిర్ణయించడం, ఈబీసీలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించనుండంతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం చేపట్టిన యువ వికాస పథకంలో అగ్రవర్ణ పేదలకు కూడా అవకాశం కల్పించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, ఈబీసీలకు యువకులకు ఈ పథకం అందేలా కృషి చేసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తకు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర తాజా, మాజీ అధ్యక్షులు అమరావది లక్ష్మి నారాయణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సూర్య చంద్రులు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది

**-సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**చేర్యాల ప్రజాజ్యోతి :**




గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కార్యకర్తలు సన్నద్దం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి తెలిపారు. సిపిఐ 100 వసంతాల వార్షికోత్సవాల సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి అంగడి బజార్ వరకు సీపీఐ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాది ఖానా ఫంక్షన్ హాల్ లో జరిగిన బహిరంగ సభకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో భారత కమ్యూనిస్టు సిపిఐ ఆవిర్భావమై వందేళ్లు పూర్తి అయిన సందర్భంగా సిపిఐ పార్టీ నిరంతరం భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాల ఆశయాల సాధనకు పోరాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించిన ప్రజావ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూ వంద 100 సంవత్సరాల పోరాటాలు త్యాగాలు కలిగిన గొప్ప చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. నిరంతరం ప్రజల పక్షాన ప్రజల కోసం నిలబడి, పోరాడేది ఒక్క ఎర్ర జెండా మాత్రమేనన్నారు. అనేక పార్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి కాలగర్భంలో కలిసిపోయినట్లు చరిత్ర చెబుతుంది భారత కమ్యూనిస్టు పార్టీ నేటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఒకే ఒక్క పార్టీ కమ్యూనిస్టు సిపిఐ మాత్రమేని, ఈ ప్రపంచంలో సూర్య ,చంద్రాదులు ఉన్నంతవరకు ఎర్రజెండా ప్రజల కోసం జీవిస్తూ ఉంటుంది. జాతీయ ఉద్యమంలో బ్రిటిష్ పాలకుల నుంచి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడిందన్నారు. హైదరాబాద్ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి పేదల పక్షాన వెట్టి చాకిరిని రూపుమాపి దున్నేవాడికే భూమి కావాలని జరిగిన పోరాటాటంలో 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని 5 వేల గ్రామాలు రాజరికం పాలన నుండి విముక్తి పొందాయని 10 లక్షల ఎకరాలు భూమి పేదలకు పంచిన పోరాట ఘట్టం చరిత్రలో నిలిచిందన్నారు. పార్లమెంట్ బ్యాంక్ జాతీయ మైనవని భూసంస్కరణల కార్మికుల అనుకూలమైన చట్టాలు రూపకల్పన తదుపరి కాలంలో ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, గృహహింస చట్టం, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు ఇంకా అనేక చుట్టాలు సిపిఐ సహకారంతో నే జరిగాయని గుర్తు చేశారు. నాటినుండి నేటి వరకు పేదల బడుగు బలహీన వర్గాల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా పేద, కార్మిక, రైతుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు బలమైన ఉద్యమ పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర నాయకులను సీనియర్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి, అందే అశోక్, జాగిరి సత్యనారాయణ, ఎడల వనేష్, కిష్టాపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, జేరిపోతుల జనార్దన్, ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, గూడ పద్మ, రామగల్ల నరేష్, పిల్లి రజిని, పొన్నబోయిన మమత, ఉడుత సత్యనారాయణ, పొన్నబోయిన మహేందర్, శివలింగు కృష్ణ, కత్తుల భాస్కర్ రెడ్డి, గూడెపు సుదర్శన్, బంగారు ప్రేమ్ కుమార్, కేశిరెడ్డి బాల్రెడ్డి, కొమ్ముల భాస్కర్, గజబింకర్ బన్సిలాల్, స్వర్గం రాజేశం, బూరుగు సత్తయ్య, నంగి కనకయ్య, వలబోజు నరసింహాచారి, శెట్టే శ్రీకాంత్, కడారి కనకయ్య, ఎర్ర అశోక్, కోయినేని వినయ్ కుమార్, చేర్యాల స్వామిదాసు, మిట్టపల్లి సుధాకర్,గజ్జల సురేందర్, మల్లం అంజయ్య, వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుని మృతి









-అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**నంగునూరు ప్రజాజ్యోతి:**

ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు గంధమల్ల యాదగిరి(44) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. దండోరా ఉద్యమంలో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గంధ మల్ల యాదగిరి మరణం నర్మెట్ట గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మంగళవారం నర్మెటలో గంధమల్ల యాదగిరి మృతదేహానికి నివాళులు అర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొని యాదగిరి పాడె మోశారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలోని ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాల్గొన్న గంధమల్ల యాదగిరి ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షునిగా రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమించారు. వర్గీకరణ కోసం జరిగిన ఉద్యమంలో యాదగిరిపై పోలీస్ నమోదయ్యాయి. దీంతో అరెస్టై జైలు జీవితం గడిపారు. దండోరా ఉద్యమంలో మందకృష్ణ మాదిగ కు ఉమ్మడి మెదక్ జిల్లాలో సన్నిహితునిగా అన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యం పాలైన యాదగిరి తన పేదరికం కారణంగా సరైన వైద్యం చేయించుకోలేకపోయారు. అనారోగ్యం కారణంగా కిడ్నీలు పనిచేయకపోవడంతో చనిపోయారు. గ్రామంలో సొంత ఇల్లు కూడా లేని గంధ మల్ల యాదగిరికి వృద్ధులైన తల్లిదండ్రులు గంధంమల్ల రాజవ్వ, నారాయణ, భార్య జ్యోతి, కుమార్తెలు సిరి చందన, లాస్య కుమారుడు అయాన్స్ ఉన్నారు. పెద్ద కుమార్తె సిరి చందన నర్మెట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివుతోంది. ప్రస్తుతం సిరి చందన రాజగోపాలపేట లోని పదవ తరగతి పరీక్షా కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు రాస్తోంది. రెండో కుమార్తె నర్మెట్టలోని ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతోంది. చిన్న కుమారుడు స్థానిక అంగన్వాడి పాఠశాలలో చదువుతున్నాడు. యాదగిరి భార్య జ్యోతి గ్రామపంచాయతీ కార్మికురాలిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. యాదగిరి కుమార్తె సిరి చందన పదవ తరగతి చదువుతున్న నర్మెట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం యాదగిరి అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. నర్మేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు యాదగిరి మృతదేహానికి నివాళులు అర్పించి డబ్బులను అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సిరిచందన ను ఓదార్చారు. విషయం తెలిసిన వెంటనే రంగారెడ్డి జిల్లా పర్యటనలో ఉన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హుటాహుటిన నర్మెటకు వచ్చారు. మృత దేహానికి నివాళులు అర్పించి యాదగిరి తల్లిదండ్రులు, అతని భార్య పిల్లలను ఓదార్చారు. అంత్యక్రియలు అయ్యేవరకు అక్కడే ఉండి అంతిమయాత్రలో యాదగిరి పాడె మోసి శ్రద్ధాంజలి ఘటించారు. యాదగిరి అంత్యక్రియల్లో అవని దినపత్రిక సంపాదకులు కూతురు రాజిరెడ్డి, బీఎస్పీ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి యాదగిరి, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ తెలంగాణ జాతీయ అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాస్ మాదిగ, టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి. కొమ్మూరి రాజిరెడ్డి ముత్యాల యాదగిరి. కొలిమి మల్లేశం శనిగరం బాబు. ఎండి అజిత్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు

## నిజామాబాద్ లో ఘనంగా కోటి తలంబ్రాల దీక్ష

-100మంది భక్తులు, 4 భజన మండలీలు పాల్గొన్నారు.

-రామకోటి రామరాజు కృషికి సన్మానించిన భక్త బృదాలు

-భద్రాచల రామయ్యకు భక్తితో గోటి తలంబ్రాలు అందజేశారు

-ఎన్ని జన్మల పుణ్యమో అని ఆనందాన్ని వ్యక్తం చేసిన భక్తులు



**రాయపోల్ మార్చి 25 ప్రజా జ్యోతి**

శ్రీరామనవమి నాడు కన్నుల పండుగగా జరిగే భద్రాచల రామయ్య కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా మంగళవారం నాడు నిజామాబాద్ లోని కొటగల్లిలో గల జైర్ కోట్ హనుమాన్ మందిరంలో వందకు పైగా భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేశారు. వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి అందరికీ జెలియజేశారు. మైసమ్మ భజన మండలి, జైర్ కోట్ భజన మండలి, మల్లికార్జున భజన మండలి, విజయగణపతి భజన మండలి పాల్గొని 4గంటల పాటు భజనను ఆలపించారు. ఈ సందర్బంగా రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవకు భక్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులుమాట్లాడుతూ మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## గ్రామాల రోడ్ల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

- 30 లక్షల సిసి రోడ్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యాదయ్య.



**చేవెళ్ల మార్చి 25(ప్రజా జ్యోతి):**

గ్రామాలలో రోడ్ల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.చేవెళ్ల పట్టణంలో విలేజ్ రచ్చబండ రోడ్డుకు 30 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు స్థానిక శాసనసభ్యులు కాలె యాదయ్య శంకుస్థాపన చెశారు. విలేజ్ కి వెళ్లే వాహనాల రాకపోకలు నిలిపివేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలు పట్టణాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. దశలవారీగా సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ వైస్ చైర్మన్ బేగరి రాములు, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగలి యాదగిరి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, చేవెళ్ళ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బేగరి నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్ల మహేష్, మాధవరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

-అందరి బాంధవుడు కెసిఆర్

-ఇఫ్తార్ విందులో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

రాయపోల్ మార్చి 25 ప్రజా జ్యోతి:

ఉపవాస దీక్షల్లో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సమరయస్యానికి ప్రతీక అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు రంజాన్ పర్వదినం ను పురస్కరించుకొని దుబ్బాకలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో సర్వ మతస్తులకు అండగా నిలిచారని, రంజాన్ పండుగను రాష్ట్ర పండుగ గా గుర్తించడం జరిగిందన్నారు.ఏటా రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందును ఇవ్వడంతో పాటు తోఫా ఇవ్వడం జరిగిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాయమాటలు చెప్పిన రేవంత్ రెడ్డి నేడు ముస్లిం సోదరులను పట్టించుకోవడం లేదన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన.అనంతరం ముస్లిం సోదరులకు ఉపవాస విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మతసామారాస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది





- కెసిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య.

చేవెళ్ల మార్చి 25(ప్రజా జ్యోతి):



మైనార్టీల సంక్షేమం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ళ పట్టణ కేంద్రం కేజీఆర్ గార్డెన్ లో చేవెళ్ళ పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కాలె యాదయ్య పాల్గొన్నారు. విందులో ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి వారితో కలిసి బంతిభోజనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ పార్టీ అని అన్నారు. హిందూ ముస్లింలు స్నేహభావంతో మెలగాలని అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు అడ్వాన్స్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులుగా శివప్రసాద్ రెడ్డి

యాచారం, జనవరి 25 (ప్రజాజ్యోతి):



కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులుగా మండల పరిధిలోని కురుమిద్ద గ్రామానికి చెందిన శివప్రసాద్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన యాచారంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేసేందుకై కంకణబద్ధంగా పనిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి పొందేలా కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతల్ని నెరవేర్చడంలో ముందుంటానని అన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ కి, మంకాల దాసుకి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు కి ఇతర పార్టీ శ్రేణులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



రాయికోడ్ మార్చి 25 (ప్రజా జ్యోతి)

మండలంలోని మాటూర్ గ్రామానికి చెందిన పాపయ్యకి రూ.60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రావడంతో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నరసింహులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్సుద్ లు బాధితుడికి చెక్కును అందజేశారు. చెక్కు మంజూరుకు కృషిచేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చంద్రయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

## ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ కిట్ పంపిణీ



కల్హే ర్. 25.మార్చ్. ట(ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలో ని నారాయణఖేడ్ నియోజకవర్గం లో రంజాన్ సందర్భంగా బీద ముస్లిం సోదరుల కొరకు నారాయణఖేడ్ ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 500 మంది పేదలకు రంజాన్ కిట్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యాక్షన్ కమిటీ బాధ్యులు తాహేర్ అలీ, మైనుద్దీన్ ఖురేషి,వాజీద్,యునూస్,మజీద్,సుబూర్,గౌస్ చిస్తీ,షబ్బీర్ సాబ్,మెయిన్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దుక్కులతో రైతులకు అధిక దిగుబడులు

**– జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు**

**– రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన**

**యాచారం, జనవరి 25 (ప్రజాజ్యోతి):**



వేసవి దుక్కులు దున్నడంతో రైతులకు లాభసాటిగా ఉండడంతో పాటు అధిక దిగుబడులు సాధించే అవకాశాలు మెండుగా ఉంటాయని వ్యవసాయ అధికారులు సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు, వ్యవసాయ అధికారి హరినాథ్ ఆధ్వర్యంలో సోమవారం చౌదర్పల్లి రైతు వేదిక వద్ద నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమాన్ని టెలివిజన్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు పాల్గొని వీక్షించారు. అనంతరం అధికారులు వేసవిలో దుక్కులు దున్నడం, నిర్వహణ పద్ధతులు, నానో ఎరువుల వాడకంపై రైతులతో సంభాషించి అవగాహన కల్పించారు. రైతులు వేసవి దుక్కులు దున్నడంలో పంటల్లో ఎక్కువ ఉత్పాదకతకు దోహదపడుతుందని అన్నారు. చెరువులోని పూడిక మట్టిని, పెంటలో పోగైన పశువుల సారాన్ని, సేంద్రియ ఎరువుల్ని వేయడంతో పొలానికి మరింత బలం చేకూరుతుందని ఫలితంగా అధిక దిగుబడును సాధించే అవకాశం ఉంటుందన్నారు. వేసవి దుక్కులు దున్నడం ద్వారా రైతులకు మేలు కలిగేలా ఉంటుందని వ్యవసాయ అధికారులు సూచనలు పాటించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవినాథ్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# న్యాయవాది ఇజ్రాయిల్ హంతకులను కఠినంగా శిక్షించాలి

**-విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేసిన న్యాయవాదులు**

**కల్వకుర్తి,మార్చ్ 25 (ప్రజా జ్యోతి)**



రాష్ట్ర రాజధాని హైదరాబాదులో పట్టపగలు యువ న్యాయవాది ఇజ్రాయిల్ ను కత్తితో పొడిచి చంపడం పట్ల దుర్మార్గ చర్య అని కల్వకుర్తి న్యాయవాదులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం కోర్టు విధులు బహిష్కరించి కోర్టు ఆవరణలో న్యాయవాదులు నల్లబ్యాడ్జీలు ధరించి హంత కు నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదులపై దాడి చేయడం హేయమైన చర్య అని కఠినమైన చట్టాలు లేకపోవడం వలన న్యాయవాదులపై నిరంతరంగా దాడులు చేయడం, హత్య చేయడం సాధారణ విషయంగా మారిందని వారు తీవ్ర ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. ఈనిరసనకార్యక్రమంలో న్యాయవాదులు వి వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ, జి వెంకట్ గౌడ్, శ్రీ కృష్ణయ్య, బి అమరేందర్, భాస్కర్ రెడ్డి, లక్ష్మణ్ రాజ్, జమీల్ అహ్మద్, నరేందర్ రెడ్డి, రామ్ గోపాల్, కోట్ల మల్లేష్, నాగరాజ్, ముకురాల మల్లేష్, శ్రీకాంత్, శివకుమార్, ప్రశాంత్, ఆంజనేయులు, శ్రీను, సత్యం తదితర న్యాయవాదులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొల్లాపూర్ లో గెలుపుకు కారణమైన డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కి వెంటనే నామినేటెడ్ పదవి ఇవ్వాలి

**-జూపల్లి కృష్ణారావు గెలవడానికి ప్రధాన పాత్రగా శ్రీనివాస్**

**-30 వేల మెజార్టీ రావడానికి కృషి చేసిన శ్రీనివాస్**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 25:**



కొల్లాపూర్ నియోజక వర్గంలో గడిచిన ఎమ్మెల్యే ఎలక్షన్లలో కాంగ్రెస్ అభ్యర్థి మంత్రి జూపల్లి కృష్ణారావు గెలవడానికి ప్రధాన పాత్ర గా వుండి కీలకంగా మారిన నేత వారి యొక్క అనుచర వర్గంతో మాట్లాడి అనూహ్యంగా వారి చర్చించుకుని టిడిపి అభ్యర్థిగా అహర్నిశలు నియోజకవర్గంలో ఎంతో కష్టపడి కరుడుగట్టిన టిడిపి కార్యకర్తలను సైతం తన మంచి వ్యక్తిత్వంతో తన మంచి నడవడికతో నేర్పుతో వారిని ఒప్పించి జూపల్లి కృష్ణారావు గెలుపుకు ప్రధాన కారకుడైన డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కు కొల్లాపూర్ లో ఎప్పుడు కనివిని ఎరగని 30 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగింది. అంతటి మెజార్టీ రావడానికి గల కారణం కరుడుగట్టిన టిడిపి కార్యకర్తలే బలమైన కారణం అని చెప్పేసి ఘంటా పదంగా చెప్తున్నారు ప్రజలు. అలాంటి ఉన్నతమైన నాయకుడిని వారి యొక్క అనుచర వర్గం అయ్యో మా చేతులారా మేము అవకాశం కల్పించి ఇప్పుడు మేము ఇబ్బందులు పడుతున్నాము మా యొక్క నాయకునికి ఇప్పటికైనా అధిష్టాన వర్గం మంత్రి జూపల్లి కృష్ణారావు తూడి మెగా రెడ్డి యొక్క ప్రోత్సాహంతో వారి యొక్క చొరవతో ఉత్తముడు మృదుస్వభావి ఎంతో ఓర్పుతో ఉండే వ్యక్తి మా నాయకుడికి ఎంతో కష్టపడి నిర్మాణం చేసుకున్న సామ్రాజ్యాన్ని మీ మీద నమ్మకంతో మీ మీద విశ్వాసంతో మీ కొరకై అంకితం చేశాడు కావున వారి యొక్క అనుచర వర్గం కోరిక మేరక అత్యధిక ఓట్లు ఉండి ఎలాంటి పదవులు లేకుండా అనాదికాలం నుండి కేవలం ఓటర్లగా నే చలామణి అవుతున్న ముదిరాజు లకు నాయకుడు అయ్యే అవకాశం వచ్చినా నియోజకవర్గం అభివృద్ధి కొరకై తను విరమించుకున్నారు అలాంటి నాయకులను వ్యక్తులను మేము గుర్తించకపోతే విశ్వాసం కోల్పోయిన వారం అవుతాము కావున డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కి వెంటనే నామినేటెడ్ పదవి ఇవ్వాలి, ఇప్పించాలని కొల్లాపూర్ నియోజక వర్గం ప్రజలు మరియు అలంపూర్ ప్రజలు వారందరూ కూడా డిమాండ్ చేస్తున్నారు.

## పామెన భీమ్ భరత్ పుణ్య దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**షాబాద్ మార్చ్ 25(ప్రజా జ్యోతి)**

చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ దంపతులను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి షాలువాతో సన్మానించి కేక్ కట్ చేపించిన షాబాద్ మాజీ సర్పంచ్ తమ్మలి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్, వర్కింగ్ ప్రసిడెంట్ లు మంగలి చెనయ్య, పామెన నర్సింలు, కిసాన్ సేల్ అధ్యక్షుడు బండ వెంకట్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలి

**-ఎం ఆర్ పి ఎస్. నాయకుడు అలిగే జీవన్**

**కల్హే ర్.25. మార్చ్. (ప్రజా జ్యోతి,**



సంగారెడ్డి జిల్లాలోని అందోల్ నియోజకవర్గం గొంగులూరు గ్రామంలో దళిత నాయకుడైన పల్లె సంజీవయ్య కుటుంబంపై సినీ నిర్మాత మురళీకృష్ణ అనుచరులు చేసిన అతనికి గాయాలు పాలు చేశారు ఇట్టి దాడిని ఖండిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నారాయణఖేడ్ నియోజకవర్గ కన్వీనర్ అలిగే జీవన్ తెలిపారు. పీడీ యాక్ట్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని కోరుతూ నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దళితుల భూములను అక్రమంగా లాక్కొని చూడాలనుకుంటున్నారు ఎదురు తిరిగితే దాడులు చేస్తున్నారు ప్రభుత్వం ఇట్టి వారిపై తగ్గిన చర్యలు తీసుకోవాలని దళిత గిరిజన మహిళ దళితుల రక్షణ కల్పించాలని కోరారు భూములను కాజేయాలని చూస్తే దళితులు ఎట్టి పరిస్థితుల్లో వారికి తగిన బుద్ధి చెప్పడానికి ముందు ఉన్నామని తెలియజేశారు. ఇలాంటి దాడులను పున రావృతమైతే ఊరుకోమన్నారు.

## పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదములు



**షాబాద్ మార్చ్ 25(ప్రజా జ్యోతి)**

నాకు సోషల్ మీడియా ద్వారా, ఫోన్ కాల్ ద్వారా కానీ, వాట్సాప్ ద్వారా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదములు చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ పుణ్య దంపతులు మీకు నేను ఎల్లపుడు రుణపడి ఉంటాను అని మీడియా ద్వారా తెలిపారు..

# ఇసుక టిప్పర్ పట్టివేత



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 25 (ప్రజా జ్యోతి):**
నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండలం గుడెబల్లూర్ థైరోడ్ సమీపంలో ప్రవహిస్తున్నటువంటి కృష్ణానది నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కే ఏ 33 బిటి 7677 నెంబర్ గల టిప్పర్లో చేగుంట వైపు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నటువంటి పోలీసులు అట్టి టిప్పర్ను ఆపి తనిఖీ చేయగా టిప్పర్లో ఇసుక ఉండడంతో టిప్పర్ యొక్క డ్రైవర్ ను అనుమతి పత్రాలు అడగగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా దొంగతనంగా తరలిస్తున్నారని తెలిసి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను కృష్ణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. రాత్రి సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు.

# పెళ్లిల ముహూర్తాలు

**-ఏప్రిల్ నెలలో ముహూర్తాల జాతర**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 25:**
పెళ్లిల ముహూర్తాలు ఏప్రిల్ నెలలో ఏకంగా 9 పెళ్లి ముహూర్తాలు



ఉన్నట్లు పండితులు చెబుతున్నారు.ఒకే నెలలో ఇన్ని మంచి రోజులు ఉండడం చాలా అరుదు.ఏప్రిల్ 1 నుండి 13 వరకు మూఢాలు.ఈ సమయంలో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించరు.ఆతర్వాత 9 ముహూర్తాలు ఉన్నాయి. ఏప్రిల్ 14,16, 18,19,20,21,25,29,30 తేదీల్లో ముహూర్తాలు ఉండటంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వేలాది మంది వివాహాలు జరగనున్నాయి.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్ గుప్త కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొడంగల్ బంజారా నాయకులు

**కొడంగల్ మార్చ్ 25 ప్రజా జ్యోతి న్యూస్:**



మంగళవారం కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్త జన్మదినం సందర్భంగా కొడంగల్ బంజారా నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కొడంగల్ మండల ఎస్టీ సెల్ తార్య నాయక్ కొడంగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఎక్క చేరు తండా గ్రామ కమిటీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ హన్యా నాయక్ సరికొండ శంకరయ్య జగ్గప్ప సామ్యా నాయక్ పాండు నాయక్ హీరసింగ్ శివ రాథోడ్ తదిరులు కాంగ్రెస్ పార్టీ బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్ మండల వ్యాప్తంగా మండల అధ్యక్షుడు జన్మదిన వేడుకలు





**కొడంగల్ మార్చ్ 25 ప్రజా జ్యోతి న్యూస్ :**
కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా జన్మదినోత్సవం ఉండడంతో కొడంగల్ మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందరం ప్రశాంత్ గుప్తా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, తదితరులు తమ అభిమాన నాయకుడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ తాత నందారం మిడిదొడ్డి వెంకటయ్య మాజీ ఎమ్మెల్యే , చిన్నాన్న నందారం మిడిదొడ్డి సూర్యనారాయణ రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న నాయకుడని ప్రజలకు పార్టీ కార్యకర్తలకు తదితరులకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ , మనలో ఒక్కడిగా ప్రజలకు సేవ చేస్తూ నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబానికి శ్రేయోభిలాషిగా ఉంటూనే తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడని నాయకులు కార్యకర్తలు కొనియాడారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత గుప్తాకు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు ప్రభుత్వ , ప్రైవేటు అధికారులు మైనారిటీ నాయకులు , తదితర సంఘాలు సంఘాల నాయకులు తదితరులు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు . ఆయా మండలాల మాజీ



సర్పంచులు మాజీ జెడ్పిటిసి లో ఎంపీటీసీలు వార్డు మెంబర్లు చైర్మన్లు , వైస్ చైర్మన్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు , తదితరులు పాల్గొన్నారు .

# హాస్టల్ వార్డెన్ ఉద్యోగం సాధించిన యువకుడు

**-మాలాంటి ఉద్యోగాలు సాధించిన వారిని చూసి మీ పిల్లలను శ్రద్ధగా చదివించండి**

**-కష్టపడి ఇష్టంతో చదివినప్పుడు విజయం మీది అవుతోంది**

**గద్వాల (ప్రజా జ్యోతి) మార్చ్ 25:**
గత వారం క్రితంలో విడుదలైన గ్రూప్ 3 పోస్టుల్లో వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ గా ఉద్యోగం సాధించిన,గట్టు మండలం మిట్టదొడ్డి గ్రామానికి చెందిన తెలుగు రమేష్. ఉద్యోగం సాధించిన సందర్భంగా గ్రామస్తులు గ్రామ పంచాయితీలో సెక్రటరీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సహకారంతో ఘనంగా రమేష్ తో పాటు తన ఎదుగుదలకు కారకురాలైన తన తల్లికి కూడా సన్మానం చేశారు. రమేష్ మాట్లాడుతూ.. మాలాంటి ఉద్యోగాలు సాధించిన వారిని చూచి,మీ పిల్లలకు చదువు మీద శ్రద్ధ పెరిగేలా చేయండి, నాలాంటి వాళ్ళు చాలా మంది మన ఊరిలో తయారు కావాలని కోరుకుంటున్న,నాకు గ్రూప్ 1 ఉద్యోగం సాధించాలని ఆశ ఉండే కానీ మిస్ అయింది.ఈ ఉద్యోగంసాధించినందుకు కూడా



సంతోషంగానే ఉంది కష్టపడి ఇష్టంతో చదివితేనే ఉద్యోగాలు సాధించుతామని తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు మరియు గ్రామ పంచాయితీ అధికారులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

# అంత్యక్రియలకు రూ 5వేల ఆర్థిక సహాయం

**-కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆర్ సి గౌడ్**

**తాండూర్ మార్చి 25 ప్రజా జ్యోతి:-**



తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి నర్సమ్మ అనే మహిళా అనారోగ్యం కారణంగా మృతిచెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న బీ.ఆర్.ఎస్ పార్టీ తాండూర్ మండల బీ.సి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతురాలు నర్సమ్మ అంత్యక్రియలకు తనవంతుగా రూ 5000ల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని చెప్పారు . దుఃఖంలో ఉన్న పేద కుటుంబాలను ఓదార్చడం వారికి తోచినంత సహాయం చేయడం కోసం మరింత మంది ముందుకు రావాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ పెద్దలు, యువ నాయకులు, ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.